بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **7**

సంచిక : **31**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**04 ఆగష్టు 2022 క్రీ, శ. 05 మొహర్రం 1444 హి,ఖ. 04 సఫర్ 1401 హి, శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَکَذَّبَ بِہٖ قَوۡمُکَ وَہُوَ الۡحَقُّ ؕ قُلۡ لَّسۡتُ عَلَیۡکُمۡ بِوَکِیۡلٍ

**అనువాదం: నీ జాతి దానిని నిరాకరించెను. వాస్తవమునకు అదే సత్యము. " నేను మీకు పర్యవేక్షకునిగాను" అని నఅవు అనుము. (అల్ అన్ఆమ్: 67).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

నిష్టాపరుల కోసం గొప్ప గొప్ప వాగ్దానాలు గలవు. నిష్టాపరులకు అల్లాహ్‌యే మిత్రుడు అవుతాడు. ఇంతకన్న గొప్ప వరం మరొకటి ఏమి ఉంటుంది.

**(హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశములు:-)**

ఇప్పుడు నేను మరల మన ముఖ్య అంశం వైపు వస్తున్నాను. నిష్టాపరులు ఎవరు? అనే విషయాన్ని తెల్పుచున్నాను. నిజానికి చూసినచో నిష్టాపరుల కోసం గొప్ప గొప్ప వాగ్దానాలు గలవు. నిష్టాపరులకు అల్లాహ్‌యే మిత్రుడు అవుతాడు. ఇంతకన్న గొప్ప వరం మరొకటి ఏమి ఉంటుంది. మేము దైవాంశ సంభోదితులము అని ప్రకటించుకొని నిష్టాపరతను అవలంభించకుండా దుష్ట దుర్మార్గములలో నడుచువారు, దౌర్జన్యం చేయువారు, ఆగ్రహించుకొనువారు. అంతేగాకా దైవాంశ సంభోదితు లమని, దైవ సామిప్యతను కల్గినవారమని స్వయముగా ప్రచారం చేసుకొనువారు అబద్ధీకులు. ఎందుకనగా అల్లాహ్ తాలా వాటి అన్నింటికి నిష్టాపరతను నిబంధనగా పేర్కొన్నాడు.

మరొక నిబంధన ఏమిటనగా, లేదా నిష్టాపరుల సంకేతము ఏమిటనగా ఇన్నల్లాహా మాఅ అల్లజీన త్తఖౌ అనగా దేవుడు నిష్టాపరులకు తోడుగా ఉంటాడు. వారికి సహాయంను అందిస్తుంటాడు. దేవుడు ఉన్నాడనే ఆధారం అతని సహాయ సహకారాలతోనే తెలుస్తుంది. దైవజనులు అనబడు ద్వారము ముందుగానే మూయబడింది. ఇప్పుడు దేవుని సహాయ సహకారల ద్వారము కూడ అదే విధముగా మూయబడింది. గుర్తుంచుకోవలసిన విషయమేమనగా అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలు అపవిత్రులకు, దుష్టులకు ఏ మాత్రం లభించదు. అవి నిష్టాపరతపైనే ఆధార పడి యున్నవి. దేవుని సహాయ సహకారాలు నిష్టాపరుల కోసమే ప్రత్యేకించబడ్డాయి.

మరొక మార్గం ఉన్నది. మానవుడు సమస్యలలో, కష్టాలలో చిక్కుకుంటాడు. అనేక రకాల అవసరాలను కల్గియుంటాడు. వాటిని పరిష్కరించుకోవడం కోసం, వాటిని దూరం చేసుకోవడం కోసం కూడనిష్టాపరత అనే నిబంధననే పాటించాలి. ఆర్థిక అసమానతలను, ఇతర సంక్లిష్ట పరిస్థితుల నుండి ముక్తిని పొందు మార్గం కూడ నిష్టాపరత మార్గమే. అందుకే వమన్ య్యత్తఖి ల్లాహ్ యజ్అల్ ల్లహు మఖ్రజన్ వ్వ యర్జుఖ్‌హు మిన్ హైసు లా యహ్‌తసిబు (త్తలాఖ్: 3-4) నిష్టాపరుల కోసం ప్రతి సమస్యలోను ఒక పరిష్కారంను చూపడం జరుగుతుంది. గోప్యముగా అతనికి స్వచ్ఛతను అనుగ్రహించబడు కారకాలను సమకూర్చడం జరుగుతుంది. అతని ఊహకు అందని మార్గాల నుండి అతనికి సంపదను సమకూర్చడం జరుగుతుంది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 379, ప్రచురణ 2018 ఖాదియాన్)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2065) హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఇల్లాలు తన ఇంటి సంపదను వృధా ఖర్చులు చేయకుండా దైవ మార్గంలో ఖర్చు చేసినచో అందుకు ప్రతిఫలమును తప్పకుండా పొందు తుంది. ఖర్చు చేసినందుకు ఆ ఇల్లాలుకు, సంపాదించినందుకు ఆమే భర్తకు, నగదును జమా చేసిన వారికి ఇలా ప్రతి ఒక్కరికి ఫుణ్యఫలం లభిస్తుంది. ఏ ఒక్కరికి కూడ ప్రతిఫలం తగ్గదు.

(2066) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒక గృహిణి తన భర్త అనుమతి లేకుండా దైవ మార్గంలో ఖర్చు చేసిన కూడ ఆమేతో పాటు ఆమే భర్తకు కూడ సగం ప్రతిఫలం లభిస్తుంది. (బుఖారి)

ఎవరైతే అధికారాన్ని, ప్రభుత్వాన్ని చేజిక్కుంచు కుంటారో వారు ప్రాపంచిక వ్యవస్థలు సమర్థుల చేతిలోనే ఉండాలని సాకూను చూపుతుంటారు.

సయ్యుదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు అన్నహల్ అధ్యాయపు 72 వ సూక్తి **వల్లాహు ఫజ్జల బఅజకుం అలా బఅజిన్ ఫి ర్రిజ్‌ఖి ఫమ అల్లజీన ఫుజ్జిలూ బి రాద్ది రిజ్‌ఖిహిం అలా మా మలకత్ అయిమానుహుం ఫహుం ఫీహి సవాఉన్ అఫ బి నిఅమతి ల్లాహి యజ్‌హదూన్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

ఎవరైతే అధికారాన్ని, ప్రభుత్వాన్ని చేజిక్కుంచు కుంటారో వారు ప్రాపంచిక వ్యవస్థలు సమర్థుల చేతిలోనే ఉండాలని సాకూను చూపుతు ంటారు. పైగా వారు కొన్ని వంశాలను, కొన్ని కుటుంబాలనే అందుకు యోగ్యులుగా నిర్ధారి స్తుంటారు. అలా రాజ్యాధికారాలను చేజిక్కించు కుంటారు. కొన్ని వంశాలకు చెందిన వారిని ప్రభుత్వాన్ని నడిపించే అర్హులుగా ప్రకటిస్తుంటారు. కాని వారికి ప్రజలతో ఏ మాత్రం అనుబంధం ఉండదు. వారి పాలన వ్యవస్థలో ప్రజల అభిప్రా యాలకు ఏ మాత్రం ప్రాధాన్యత ఉండదు. అదే విధముగా మరి కొన్ని మానవ హక్కులను కూడ అనగా ధార్మిక వేత్తలు, పీరులు, జోతిష్యులు వంటి వాటిని కూడ కొందరికే ఆపాదిస్తుంటారు. ధర్మాన్ని పండితులకు, మౌల్వీలకు, ఫాద్రీలకు ఆస్తులుగా కేటాయిస్తుంటారు. వీరు ప్రజలకు ధర్మమును గూర్చి తెలియజేయరు, ప్రజలలో ధర్మంను గూర్చి తెలుసుకోవాలనే ఆసక్తిని కల్పించరు. పైగా ధార్మిక పర్యవేక్షకులు చెప్పిన విధముగా నడుచుకోవడమే ప్రజల కర్తవ్యమని భావిస్తుంటారు. అంతేగాని ధార్మిక గ్రంథాలను అభ్యసించడం, వాటి నుండి ప్రయోజనాన్ని పొందడం వంటివి ప్రజల పనియే కాదనట్లుగా వ్యవహరి స్తుంటారు.

మొత్తానికి ఒక జాతి ప్రవక్తుత్వ కాలానికి దూరమైన కొద్ది మానవ జాతి యొక్క హక్కులు కేవలం కొన్ని వంశీయుల చేతిలో వారసత్వంగా చిక్కుకపోతుంటాయి. సాధారణ ప్రజలు ధార్మిక మరియు ప్రాపంచిక వ్యవహారాలలో సలహాలు, సూచనలు ఇచ్చేందుకు అర్హులు కాదని భావించడం జరుగుతుంది. ఈ వ్యత్యాసం మరియు తేడాను ఒక కల్పిత సామర్థ్య ఫలితముగా తెల్పబడుతుంది. ఒక చక్రవర్తి యొక్క మందబుద్ధి కుమారుడు ప్రపంచంలోనే అందరి కంటే ఎక్కువ వివేకవంతుడిగా కీర్తించబడుతాడు. ఆ మూర్ఖుడు తన రాజ్యంలో అజ్ఞాన పూరిత ప్రకటనను ప్రకటించి కూడ తాను వివేక వంతుడినని గర్విస్తుంటాడు. ఆ ప్రకటనలో అసందర్భ పదాలను కూడ ఉపయోగి స్తుంటాడు. పైగా ప్రజల కోసం ఫలాన అత్యంత ప్రయోజన కరమైన స్కీంను రూపొందిస్తున్నామని కూడ ఆ ప్రకటన ద్వారా తెలియజేస్తాడు. వాస్తవానికి అది ప్రజలకు అప్రయోజనకరమైనదిగా ఉంటుంది. ......మొత్తానికి ఎంత పెద్ద మూర్ఖుడో అంత పెద్ద మొత్తంలో అసందర్భ పదాలను ఉపయోగిస్తూనే ఉంటాడు.

ఈ పరిస్థితియే ధార్మిక ప్రపంచంలో కొనసాగుతుంది. ఉలమాల కుమారులు సగం విద్యను నేర్చుకుంటారు. పరిశోధించే, పర్యవేక్షించే స్థోమత వారికి ఉండనే ఉండదు. వారు మౌల్వీల కుమారులైనందునే వారు గొప్పవారిగా భావించబడుతారు. ఆధార రహితముగా వారి మాటలను ఆమోదించాలని ప్రజలను శాసిస్తుంటారు. అర్థరహిత కథనాలను, ఆధారరహిత ఉల్లేఖనాలను, కల్పిత కథనాలను దేవుని వాక్యములుగా ప్రజలకు వినిపిస్తుంటారు. వాటిని తిరస్కరించేవారిని అవిశ్వాసులు, ధర్మభ్రష్టులు అని నిర్ధారిస్తారు.

**ఈ సంచికలోని అంశాలు:**


1⇔ జుమా ప్రసంగం 10 జూన్ 2022 . 2వ పేజిలో..

2 ⇔ హుజూర్ అన్వర్ గారి పర్యటనల నివేదిక .....8వ పేజిలో



**జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్**

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు కాలం నాటి యమామ యుద్ధంను గూర్చిన ప్రస్తావన కొనసాగుచుండెను. ఈ యుద్ధంను గూర్చిన మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.

హజ్రత్ ఉమ్మే అమ్మార్ రజి యమామ యుద్ధంలో గాయపడింది. ఖడ్గపు మరియు భర్చికి చెందిన 11 గాయలైనాయి. ఇవియే గాకుండా వారి ఒక చేయి కూడ తెగిపోయింది. హజ్రత్ అబూబకర్ రజి వారిని పరామర్శించుటకు వచ్చారు. కఅబ్ బిన్ ఉజుజ్ ఆ రోజు భీకరమైన యుద్ధం చేశారు. ఆ రోజు ప్రజలకు చాలా కష్టాలను ఎదుర్కొవలసి వచ్చింది. ప్రజలు ఓటమిని చూసి సైన్యపు చివరి వరుసను దాటి కూడ పారిపోయారు.

ఖురైష్‌ల ఒక బృందం హజ్రత్ ఖాలిద్ రజి గారి ఈ లేఖను తీసుకవచ్చింది. వారు కూడ హజ్రత్ ఖాలిద్ రజిను మన్నించమని కోరగా హజ్రత్ అబూబకర్ రజి మీరు సత్యం పలుకుచున్నారని అన్నారు. ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి చెప్పిన సమాధానంను, క్షమాపణలను స్వీకరించారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 10 జూన్ 2022, (10 హిజ్రత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు కాలం నాటి యమామ యుద్ధంను గూర్చిన ప్రస్తావన కొనసాగుచుండెను. ఈ యుద్ధంను గూర్చిన మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా తెలిపారు: అబ్బాద్ బిన్ బిషర్ తెల్పుచుండగా నేను విన్నాను. ఓ అబూ సయీద్! మేము బుజాఖా యుద్ధంను జయించిన తరువాత ఆ రోజు రాత్రి నేను ఒక కల చూశాను. ఆకాశం నా కొరకు తెరువబడింది. నేను ప్రవేశించిన తరువాత ముయబడింది. దీని అర్థం అమరత్వం. అబూ సయీద్ ఇలా తెలిపారు. అందుకు నేను ఇన్షా అల్లాహ్ ఏది ఏమైన మన మంచికే జరుగుతుంది. వారు ఇలా తెలిపారు: యమామ రోజున నేను మిమ్ములను చూస్తున్నాను. మీరు అన్సార్‌లను మా వైపు రండి అని పిలుస్తున్నారు. ఆ పిలుపుకు 400ల మంది వెనుకకు వచ్చారు. బరా బిన్ మాలిక్ మరియు అబూ దుజాన మరియు అబ్బాద్ బిన్ బిషర్‌లు వారిలో ముందున్నారు. వారందరు తోట ద్వారము వరకు చేరుకున్నారు. అబ్బాద్ బిన్ బిషర్ అమరుడైన క్రమంలో వారి ముఖముపై చాలా ఎక్కువగా ఖడ్గపు గాయాలు ఉన్నందున నేను వారిని గుర్తించలేక పోయాను. కాని వారి శరీరంపై ఉన్నటు వంటి ఒక గుర్తు వలన నేను వారిని గుర్తించాను.

మరల హజ్రత్ ఉమ్మే అమ్మార రజిను గూర్చిన ప్రస్తావన వస్తుంది. ఇస్లామీయ చరిత్రలోనే ఎంతో గొప్ప వీరనారిమణిగా పేరుగాంచిన అనుచరురాలిగా ఉమ్మే అమ్మార నిలిచిపోయింది. వారి అసలు పేరు నుసైబ బిన్త్ కఅబ్. ఈ అనుచరురాలు ఉహద్ యుద్ధంలో కూడ పాల్గొన్నారు. ఎంతో వీరోచితముగా యుద్ధం చేసింది. ముసల్మానులకు విజయం చేకూరే వరకు ఈ అనుచరురాలు తోలు సంచిలో నీళ్ళు నింపుకొని వచ్చి ముస్లిం సైన్యానికి సేదతీర్చేవారు. కాని ఓటమి పాలైనప్పుడు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడి శత్రువుల దాడులను ఎదుర్కొసాగింది. శత్రువులు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంలోకి చేరుకోవడానికి ప్రయత్నించగా ఈ అనుచరురాలు ఖడ్గము మరియు బాణాలతో వారిని అడ్డుకునేది. ఉహద్ యుద్ధంలో ఈ అనుచరురాలు కుడివైపు నుండి ఎడమ వైపు నుండి వీరోచితముగా పోరాడడంను నేను కూడ చూశాను అని తరువాత ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా తెలిపారు. ఇబ్నే ఖిమఅ ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అతి సమీపంనకు చేరుకున్న తరుణంలో ఉమ్మే అమ్మార రజియే ముందుకు వచ్చి అతనిని అడ్డుకున్నది. ఈ క్రమంలోనే హజ్రత్ ఉమ్మే అమ్మార రజి భుజంపై చాలా తీవ్ర గాయమైనది. ఆ అనుచరురాలు కూడ ఖడ్గంతో దాడి చేసింది కాని శత్రువు రెండు కవచాలను ధరించాడు. అందుకే అతనికి ఎలాంటి గాయం కాలేదు. మొత్తానికి ఇది ఉమ్మే అమ్మార రజి గారి చారిత్రాత్మక ఘటన. మరల వీరు వీరి కుమారుడు అబ్దుల్లాహ్ ముసైల్మా కజ్జాబ్‌ను హత్య చేశాడని కూడ తెల్పుచున్నారు. హజ్రత్ ఉమ్మే అమ్మార రజి స్వయముగా ఆ రోజు యమామ యుద్ధంలో పాల్గొన్నది. ఈ యుద్ధంలో వారి చేయి ఒకటి తెగిపోయింది. హజ్రత్ ఉమ్మే అమ్మార రజి ఆ యుద్ధంలో పాల్గొనడానికి గల కారణంను ఈ విధముగా తెల్పడం జరిగింది. వారి కుమారులు హజ్రత్ హబీబ్ బిన్ జైద్ హజ్రత్ అమిర్ బిన్ ఆస్ రజితో పాటు ఉమ్మాన్ లో ఉండగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. ఈ మరణ వార్త అమర్‌కు తెలియగానే వారు ఉమ్మాన్ నుండి తిరిగి వచ్చారు. మార్గమధ్యలో ముసైల్మా కజ్జాబ్ ఎదురుపడ్డాడు. కాని హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి అక్కడి నుండి తెలివిగా వెళ్ళిపోయారు. కాని హబీబ్ బిన్ జైద్ రజి మరియు అబ్దుల్లాహ్ బిన్ వహాబ్ రజిలు అక్కడే ఉండిపోయారు. ఆ ఇరువురిని ముసైల్మా కజ్జాబ్ బంధించాడు. ఆపై వారిని నేను అల్లాహ్ ప్రవక్తనని మీరు విశ్వసించుచున్నారా? అని అడిగాడు. అందుకు వారిలో అబ్దుల్లాహ్ బిన్ వాహ్హాబ్ అవును అని సమాధానం ఇచ్చారు. అయినా కూడ ముసైల్మా అతనిని గొలుసుతో బంధించమని ఆదేశించాడు. అతనికి నమ్మకం కుదరలేదు. బహుశా ప్రాణాలను కాపాడుకోవడం కోసం అలా సమాధానం ఇచ్చాడని భావించాడు. ఆ తరువాత హబీబ్ బిన్ జైద్‌ను నేను అల్లాహ్ ప్రవక్తను అని విశ్వసించుచున్నావా? అని అడిగాడు. అందుకు వారు నాకు సరిగా వినపడదు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అతడు మరల ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యమిస్తున్నావా? అని అడిగాడు. అందుకు వారు (రజి) అవును అని సమాధానం ఇచ్చారు. అందుకు ముసైల్మా ఆదేశం మేరకు వీరిని ముక్కలు ముక్కలు చేయడం జరిగింది. వారిని ఎప్పుడు నీవు నేను దేవుని ప్రవక్తను అని సాక్ష్యామిస్తున్నావా? అని అడిగినా కూడ వారు మాత్రం నాకు వినపడడం లేదు అని సమధానం ఇచ్చేవారు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్తయని సాక్ష్యామిస్తున్నావా? అని అడిగినచో అందుకు వారు అవును అని సమాధానం ఇచ్చేవారు. అప్పుడు వారి రజి గారి ఒక అవయవాన్ని కోసేవారు. వారి రజి చేతులను భుజాల వరకు కోసివేశారు. వారి కాళ్ళను తోడల వరకు కోసివేశారు. చివరికి వారి రజిను మంటలో వేసి కాల్చివేశారు. ఇంతగా దౌర్జన్యం చేసిన కూడ వారు రజి మాత్రం తమ విశ్వాసాన్ని వీడలేదు. ముసైల్మా కూడ తన పట్టుదలను వదల లేదు. చివరికి వారు రజి అమరులైనారు.

మరొక కథనము ప్రకారం హజ్రత్ హబీబ్ రజి ముసైల్మా వద్దకు ఒక లేఖ ను తీసుకవెళ్ళారని ఆ సమయంలో అతడు హజ్రత్ హబీబ్ రజిను ఈ విధముగా ముక్కలు ముక్కలుగా కోసి అమరుడిని చేశాడని , ఆ తరువాత మంటలో వేసి కాల్చినాడని గలదు. హజ్రత్ ఉమ్మే అమ్మారహ్ రజికు తన కుమారుడు అమరుడైన విషయం తెలియగా వారు ముసైల్మాతో

పోరాడుతానని, ఆ క్రమంలో అతడిని చంపుతానని లేదా ఆ ప్రయత్నంలో చనిపోయి వీరమరణం పొందుతానని శపథం చేశారు.

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి యమామ యుద్ధం కోసం సైన్యాన్ని సిద్ధం చేసుకున్న తరుణంలో ఉమ్మే అమ్మారహ్ రజి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి సేవలోకి చేరుకొని, యమామ యుద్ధంలో పాల్గొనుటకు అనుమతించాలని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి మీ లాంటి వీరనారీమణులు యుద్ధానికి బయలుదేరినచో మిమ్ములను ఎవరు ఆపగలరు? అల్లాహ్ పేరుతో మీరు బయలు దేరండి అని అనుమతించారు. ఆ యుద్ధంలో వారి మరొక కుమారుడు అబ్దుల్లాహ్ కూడ పాల్గొన్నాడు. వారు ఇలా తెలిపారు. మేము యమామ చేరుకున్న తరువాత భీకర యుద్ధం జరిగింది. అన్సార్‌లు సహాయం కోసం పిలువగా ఇతర ముసల్మానులు వారికి సహాయం చేయడం కోసం వారి వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో మేము తోటవద్దకు చేరుకోగా శత్రువులు తోట ద్వారాములు మూసుకొని తోటలో ముసైల్మాతో పాటు ఒక వైపు దాచుకున్నారు. మేము బలవంతముగా ఆ తోటలోకి ప్రవేశించాము. కొంత సమయం వరకు మేము వారితో యుద్ధం చేశాము. అల్లాహ్ ప్రమాణం! తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం వారు చేసినంత ప్రయత్నాన్ని మరొకరు చేసినట్లు నేను చూడలేదు. ఈ క్రమంలోనే నేను దేవుని శత్రువైన ముసైల్మాను చూడగానే పట్టుకోవాలని నిర్ణయించుకున్నాను. అతడు కనబడినచో వదిలి పెట్టనని, అతడని చంపుతాను లేదా నేనే చనిపోతాను అని నేను అల్లాహ్‌తో వాగ్దానం చేసుకున్నాను. ఇరుపక్షాల వారు యుద్ధం ప్రారంభించారు, ఖడ్గాలు ఒకదానిచో మరొకటి పోటి పడుచున్నాయి. ఖడ్గాల శబ్దాలు తప్ప వారికి మరే శబ్దాలు వినిపించడం లేకుండెను. ఈ క్రమంలోనే నేను అల్లాహ్ శత్రువుని చూశాను. నేను అతనిపై దాడి చేశాను. ఒక వ్యక్తి నా ముందుకు వచ్చినా చేతిపై దాడి చేసి, నా చేతిని నరికివేశాడు. అయినా కూడ నేను చలించలేదు. ఆ దుష్టుడి వరకు చేరుకోవాలన్నేది నా ఆకాంక్ష. కాని అంతలోనే అతడు నేలపై పడిపోయాడు. అతని వద్ద నా కుమారుడు అబ్దుల్లాహ్ ఉన్నాడు. నా కుమారుడే అతడిని హత్య చేశాడు. మరొక కథనములో ఈ విధముగా కూడ గలదు. హజ్రత్ ఉమ్మే అమ్మార రజి ఇలా తెలిపారు. నా కుమారుడు తన వద్ద ఉన్న వస్త్రంతో ఖడ్గానికి ఉన్న రక్తపు మరకలను తూడ్చుతున్నాడు. అప్పుడు నేను ముసైల్మా ను నీవే హత్య చేశావా? అని నా కుమారుడిని అడిగాను. అందుకు నా కుమారుడు అవును తల్లి! అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు నేను కృతజ్ఞతతో సజ్దా చేశాను. హజ్రత్ ఉమ్మే అమ్మారహ్ ఇలా తెలిపారు. అల్లాహ్ శత్రువుల కూకటి వ్రేళ్ళను కత్తిరించాడు. యుద్ధం ముగిసింది. నేను తిరిగి ఇంటికి వస్తుండగా హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఒక అరబ్ వైద్యుడిని నా వద్దకు తీసుకవచ్చారు. ఆ వైద్యుడు కాగుతున్న నూనెతో నాకు వైద్యం చేశాడు. అల్లాహ్ ప్రమాణం! ఈ వైద్యం నా చేయి తెగిపోయిన దానికంటే చాలా బాధను కల్గించింది. హజ్రత్ ఖాలిద్ రజి నా విషయంలో చాలా జాగ్రతలు తీసుకున్నాడు. మాతో ఉత్తమముగా వ్యవహరించారు. మా హక్కును ఎల్లప్పుడు గుర్తుపెట్టుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మా గురించి చేసిన వసియ్యత్‌ను కూడ నెరవేర్చేవారు. అబ్బాద్ మరల ఇలా తెలిపారు: ఓ నా బాపమ్మ! యమామ యుద్ధంలో ముసల్మానులు అధిక సంఖ్యలో గాయపడ్డారా? అని నేను అడుగగా, అందుకు వారు ఓ నా మనుమడా! అల్లాహ్ శత్రువు మరణించు సమయానికి ముసల్మానులలో సుమారు అందరు గాయాలపాలై ఉన్నారు. నా ఇద్దరు సోదరులు కూడ ఎంతగా గాయపడ్డారనగా వారి జీవితానికి ఎలాంటి ఆశయే లేకుండెను. యమామ ప్రాంతంలో ప్రజలు 15 రోజుల వరకు ఉన్నారు. యుద్ధం ముగిసింది కాని గాయాల వలన అన్సార్ మరియు ముహాజిర్‌లలో చాలా తక్కువ మందియే హజ్రత్ ఖాలిద్ రజితో పాటు నమాజ్ సల్పేవారు. మరల వారు ఇలా తెలిపారు: బనూ తై తెగవారు ఆ రోజు అందరి కంటే ఎక్కువగా పరీక్షించబడ్డారని కూడ నాకు తెలుసు. ఆ రోజు అద్దీ బిన్ హాతిమ్ సహనంను పాటించండి, సహనంను పాటించండి. నా తల్లి దండ్రులు మీ కోసం అంకితమైపోవుదురు గాకా! పిలుస్తుండగా నేను విన్నాను. ఆ రోజు నా కుమారుడైన జైద్ ఎంతో వీరోచితంగా యుద్ధం చేశాడు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమ్మే అమ్మార్ రజి యమామ యుద్ధంలో గాయపడింది. ఖడ్గపు మరియు భర్చికి చెందిన 11 గాయలైనాయి. ఇవియే గాకుండా వారి ఒక చేయి కూడ తెగిపోయింది. హజ్రత్ అబూబకర్ రజి వారిని పరామర్శించుటకు వచ్చారు. కఅబ్ బిన్ ఉజుజ్ ఆ రోజు భీకరమైన యుద్ధం చేశారు. ఆ రోజు ప్రజలకు చాలా కష్టాలను ఎదుర్కొవలసి వచ్చింది. ప్రజలు ఓటమిని చూసి సైన్యపు చివరి వరుసను దాటి కూడ పారిపోయారు. కఅబ్ పిలుపునిచ్చారు. ఓ అన్సార్‌లారా! అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు సహకరించుటకు రండి!. అలా పిలుస్తూ పిలుస్తూ వారు ముహిక్కమ్ బిన్ తుఫైల్ వరకు చేరుకున్నారు. ముహిక్కం వారిపై దాడి చేశాడు. ఫలితముగా వారి ఎడమ చేయి తెగిపోయింది. అల్లాహ్ ప్రమాణం! అయినా కూడ వారు చలించలేదు. కుడి చేతితో యుద్ధం చేస్తూనే ఉన్నారు. మరోప్రక్క ఎడమ చేతి నుండి రక్తం కారుతూనే ఉన్నది. అలా పోరాడుతూనే వారు తోట వరకు చేరుకున్నారు. తోటలోకి కూడ ప్రవేశించారు. హాజిబ్ బిన్ జైద్ ఔస్‌ను ఓ అష్‌హల్! అని పిలిచాడు. అందుకు సాబిత్ వారితో ఓ అన్సార్‌లారా! అని పిలువుము. ఎందుకనగా వారు మన ఇరువురికి చెందిన సైన్యం అని అన్నారు. అప్పుడు జైద్ వారిని ఓ అన్సార్‌లారా! ఓ అన్సార్‌లారా! అని పిలిచారు. ఈ క్రమంలోనే బనూ హునైఫా తెగ వారు ముస్మానులపై దాడి చేశారు. ప్రజలు చెల్లా చెదురైనారు. ఈ క్రమంలో వారు ఇద్దరు శత్రువులను హత్య చేసి స్వయముగా వారు కూడ అమరులైనారు. వారి నాయకత్వంను ఉమైర్ బిన్ ఔస్ చేపట్టినారు. వారిపై కూడ శత్రువులు మూకుమ్మడిగా దాడి చేశారు. అలా వారు కూడ అమరులైనారు. ఆ తరువాత అబూ అఖీల్ నాయకత్వం వహించారు. అబూ అఖీల్ అన్సార్‌లకు మిత్రపక్షకులు. అబూ అఖీల్ తెగవారే అందరి కంటే ముందుగా యమామ యుద్ధం కోసం బయలు దేరినారు. వారికి ఒక బాణము తగిలింది. ఆ బాణము భుజాన్ని చీల్చుకుంటూ గుండె వరకు చేరుకున్నది. అయినా కూడ వారు ఆ బాణాన్ని లాగి బయటికి తీశారు. ఆ గాయం వలన వారు చాలా బలహీన పడ్డారు. ఆ సమయంలో మాఅన్ బిన్ అద్దీ ఓఅన్సార్‌లారా! శత్రువులను ఎదుర్కొనుటకు రండి! అని పిలుస్తుండగా విన్నారు. అబూ ఉమైర్ ఇలా తెలిపారు. అబూ అఖీల్ తమ ప్రజల వద్దకు వెళ్ళడానికి లేచి నిలబడ్డారు. వారిని చూసి ఓ అబూ అఖీల్ మీ సంకల్పం ఏమిటి? యుద్ధంలో పాల్గొనడానికి మీకు కావలసినంత శక్తి లేదు. మీరు చాలా బలహీనపడిపోయారు. అందుకు అఖీల్ పిలుస్తున్న వ్యక్తి నా పేరుతో నన్ను పిలుస్తున్నాడు అని సమాధానం ఇచ్చారు. అందుకు నేను వారితో వారు అన్సార్‌లను పిలుస్తున్నారు. అంతేగాని గాయపడిన వారిని కాదని అన్నాను. అప్పుడు అబూ అఖీల్ నేను కూడ అన్సార్‌నే. కావున ఇతరులు రాకపోయినా పర్వాలేదు కాని నేను మాత్రం తప్పకుండా వెళ్ళుతాను. ఇబ్నే ఉమర్ ఇలా తెలిపారు. అబూ అఖీల్ ధైర్యం చేసుకొని నిలబడ్డారు. ఆపై తమ కుడి చేతితో ఖడ్గాన్ని తీసుకొని ఇలా పిలుపునిచ్చారు. ఓ అన్సార్‌లారా! హునైన్ యుద్ధం రోజు వలే తిరిగి ఒక్కసారిగా మూకుమ్మడి దాడి చేయండి. ఫలితముగా అందరు ఏకమైయ్యారు. శత్రువుల ముందు ముసల్మానులు ఢాలుగా నిలుస్తూ పోరాడుతూ పోరాడుతూ శత్రువులు ఒక తోటలో తలదాచుకునే స్థితికి తీసుకవచ్చారు. కాని వారందరు కలిసి మెలిసిపోయారు. అనగా తోటలోపల కూడ భీకర యుద్ధం జరిగింది. ఒకరి ఖడ్గాలు మరొకరిపై దాడి చేశాయి. నేను అబూ అఖీల్‌ను చూశాను. వారి చేయి భుజం నుండి వేరైపోయింది. ఆ చేయి నేలపై పడింది. వారికి 14 గాయాలు అయినాయి. ఆ గాయాలన్నింటి వలన వారు అమరులైనారు. ఇబ్నే ఉమర్ ఇలా తెలిపారు. నేను అబూ అఖీల్ వద్దకు చేరుకునే సరికి వారు నేలపై పడిపోయారు. చివరి శ్వాస తీసుకుంటున్నారు. అప్పుడు నేను వారితో ఇలా అన్నాను. ఓ అబూ అఖీల్! అందుకు వారు సరిగా ఉచ్చరించలేని స్థితిలో లబ్బేక్ అని అన్నారు. ఆపై ఎవరు ఓడిపోయారు? అని అడిగారు. అందుకు నేను మీకు శుభవార్తనిస్తున్నాను. అల్లాహ్ శత్రువు ముసైల్మా కజ్జాబ్ చంపబడ్డాడు. అందుకు వారు అల్ హందులిల్లాహ్ అని పలుకుతూ తమ వ్రేలును ఆకాశం వైపు చూపుతూ ప్రాణాలు విడిచారు. ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు: నేను నా తండ్రిగారికి వారి సాహసాన్ని గూర్చి పూర్తి వివరించి చెప్పాను. అందుకు వారు అల్లాహ్ వారిని

కరుణించుగాకా! వారు ఎల్లప్పుడు అమరత్వపు ఆకాంక్షను కల్గియుండేవారు. నాకు తెలిసినంత వరకు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రముఖ అనుచరులలో ఒకరు. పైగా వారు ఆరంభకాలంలో ఇస్లాంను స్వీకరించనవారు అని అన్నారు.

ముజాఅ బిన్ మురారా బనూ హనీఫా తెగ నాయకులు. వీరిని గూర్చి గతంలోనే ప్రస్తావించడం జరిగింది. ఒకరోజు వారు మాఅన్ బిన్ అద్ది గారిని గూర్చి ప్రస్తావించారు. నాకు అతనికి పూర్వం నుండి ఉన్న సాన్నిహిత్యం వలన వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ నా వద్దకు వచ్చిపోయేవారు. మరల ముజాఅ ఇలా తెలిపారు: యమామ యుద్ధం ముగిసిన తరువాత ఒక బృందంలో వారు కూడ హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వచ్చారు. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి తమ మిత్రులతో కలిసి అమరుల సమాధులను చూడడానికి బయలుదేరుచున్నారు. నేను కూడ వారితో కలిసి బయలుదేరినాను. అలా హజ్రత్ అబూబకర్ రజి మరియు వారి మిత్రులు కలిసి 70 మంది అనుచరుల సమాధులను చూశారు. నేను ఇలా విన్నవించుకున్నాను. ఓ రసూలుల్లాహ్ ఖలీఫా! యమామ యుద్ధంలో పాల్గొన్న ఖడ్గాల దాడులను ఎదుర్కొంటూ స్థిరముగా నిలబడిన అనుచరులను మించినవారిని, మరియు విరోచితముగా శత్రువులతో పోరాడిన వారిని మరొకరిని నేను చూడలేదు. నేను కూడ వారిలో ఒకరిని చూశాను. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, నాకు వారి మధ్య స్నేహం ఉన్నది. అందుకు హజ్రత్ అబూబకర్ రజి (మీరు అతనిని గుర్తించారా) అతడు మోయిన్ బిన్ అద్ది? నా అని అడిగారు. అప్పుడు నేను అవును అని సమాధానం ఇచ్చాను. హజ్రత్ అబూబకర్ రజికు మా ఇరువురి మధ్యలో ఉన్నటు వంటి స్నేహాన్ని గూర్చి తెలుసు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! వారిని కనికరించుము. నీవు ఒక సత్పురుషునిని గూర్చి ప్రస్తావించావు. అందుకు నేను ఇలా విన్నవించుకున్నాను. ఓ ఖలీఫతుర్రసూలు! ఇప్పుడు కూడ నేను నా కన్నుల ముందు ఆ దృశ్యాన్ని చూస్తున్నట్లుగా అనిపిస్తుంది. నేను ఖాలిద్ బిన్ వలీద్ రజి గుడారంలో బంధించబడ్డాను. ముసల్మానులు పట్టును కోల్పోయారు. ఎంతగా పట్టును కోల్పోయారనగా ఇక వారు తిరిగి పట్టు సాధిస్తారని నేను ఊహించలేదు. ఇది నాకు అయిష్టాన్ని కల్గించింది. హజ్రత్ అబూబకర్ రజి అతనిని నిజంగా నీకు అయిష్టాన్ని కల్గించిందా? అని అడిగారు. ఎందుకనగా అతడు ధర్మభ్రష్టతను అవలంభించాడు, అందుకే అతనిని ఖైదీ చేయడం జరిగింది. మొత్తానికి ఇలా తెలిపాడు అందుకు నేను సమాధానంగా నిజంగా దేవుని ప్రమాణం! నాకు అయిష్ట కల్గింది అని తెలిపాను. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి దేవునికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను అని అన్నారు.

ముజాఅ ఇలా తెలిపారు: నేను మాఅన్ బిన్ అద్దిని చూశాను. వారు ఎరుపు రంగు వస్త్రాన్ని తలకు చుట్టుకొని వెనుకకు తిరిగి దాడి చేస్తున్నారు. ఖడ్గం భుజాన పెట్టుకున్నారు. దాని నుండి రక్తం కారుతుంది. ఆ సమయంలో కూడ వారు ఓ అన్సార్‌లారా! పూర్తి బలాన్ని ఉపయోగించి యుద్ధం చేయండి అని పిలుపునిచ్చారు. అందుకు అన్సార్‌లు వెనుదిరిగి పూర్తి బలాన్ని ఉపయోగిస్తూ యుద్ధం చేశారు. ఎంతభీకరముగా యుద్ధం చేశారనగా శత్రువుల పాదాలు పట్టుతప్పిపోయాయి. నేను ఖాలిద్ బిన్ వలీద్ రజితో పాటు తిరుగుతున్నాను. బనూ హనీఫా తెగకు చెందిన వారిని నేను గుర్తిస్తున్నాను. అన్సార్‌లు కూడ అమరులై క్రిందపడిపోవడాన్ని కూడ నేను చూస్తున్నాను. హజ్రత్ అబూబకర్ రజి ఈ మాటలు విని ఏడ్చారు. ఎంతగా ఏడ్చారనగా వారి కన్నులలో నుండి కన్నీరు ధారలు కారాయి.

అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు: జొహర్ సమయం వేళలో మేము తోటలోకి ప్రవేశించాము. అక్కడ భీకర యుద్ధం జరిగింది. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ముఅజ్జిన్‌కు అజాన్ ఇవ్వమని ఆదేశించారు. అందుకు అతడు తోట గోడపై నిలబడి అజాన్ ఇచ్చారు. ప్రజలు యుద్ధంలో లీనమై ఉండడం వలన నమాజ్‌కు రాలేక పోయారు. ఈ క్రమంలోనే అసర్ సమయానికి యుద్ధం ముగిసింది. హజ్రత్ ఖాలిద్ రజి మాకు జొహర్ మరియు అసర్ నమాజ్‌లను చదించారు. ఆ తరువాత వారు మంచి నీళ్ళు త్రాగించేవారిని మృతుల వైపు పంపించారు. నేను కూడ వారితో పాటు బయలుదేరినాను. నేను అబూ అఖీల్ వద్ద నుండి వెళుచుండగా చూశాను. వారికి 15 గాయాలైనాయి. వారు నన్ను మంచినీళు అడిగారు. నేను వారికి మంచినీళ్ళు ఇచ్చాను. వారి గాయాలన్నింటి నుండి మంచినీళ్ళు కారసాగాయి. ఆపై వారు వీరమరణం పొందారు. ఆ తరువాత నేను బిషర్ బిన్ అబ్దుల్లాహ్ వద్దకు చేరుకున్నాను. వారు కూడ నేలపై పడిపోయారు. నన్ను చూసి మంచి నీళ్ళు అడిగారు. నేను వారికి మంచినీళ్ళు త్రాపించాను. ఆ తరువాత వారు కూడ అమరులైనారు.

మహ్మూద్ బిన్ లుబైద్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ఖాలిద్ రజి యమామ ప్రజలతో యుద్ధం చేసిన తరుణంలో ఆ యుద్ధం పెద్ద సంఖ్యలో ముసల్మానులు వీరమరణం పొందారు. వారిలో అధికులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సహాబ (రజి) లున్నారు. ప్రాణాలతో ఉన్నటు వంటి ముస్లిం సైనికులు కూడ చాలా వరకు గాయాలపాలైనారు.

(అల్ ఇక్తఫా, సంపుటి 2,భాగం 1, పుట 57-66 ఆలముల్ కుతుబ్ బేహ్‌రూత్ 1997)(సీరస్సహాబియాత్ సయీద్ అన్సారి పుట 122, ముష్తాఖ్ బుక్ కార్నర్ లాహోర్) (సయ్యదినా అబూబకర్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహార శైలి, సేలాబి పుట 349, ఫుర్ఖాన్ ట్రస్ట్ ఖాన్ ఘడ్ పాకిస్తాన్)

హజ్రత్ ఖాలిద్ రజికు ముసైల్మా మరణించిన వార్త తెలిసినప్పుడు వారు ముజాఅను భేడీలతో పిలిపించి ముసైల్మాను గుర్తించమని ఆదేశించారు. అందుకు అతడు శవాలను క్షుణ్ణంగా పరిశీలించి చూశాడు కాని వాటిలో అతని శవం కనిపించలేదు. ఆ తరువాత వారు తోటలోకి వెళ్ళిచూడగా అక్కడ పొట్టిగా, చందనపు రంగులలో, పొట్టి ముక్కుగల ఒక శవం పడి ఉండడాన్ని చూసి అతడిని పరీక్షించి, అతడే ముసైల్మా అని అతని నుండి మీకు పూర్తి విముక్తి లభించిందనని తెలిపాడు. అప్పుడు హజ్రత్ ఖాలిద్ రజి ఇలా అన్నారు. ఈ వ్యక్తియే మీతో చాలా క్రూరముగా వ్యవహరించాడు. ముజాఅ ఖైదీ చేయబడ్డాడు, పైగా బనూ హనీఫా తెగకు చెందిన నాయకుడు కూడ. అందుకే అతడు తమ తెగవారిని కాపాడు కోవాలని చూశాడు. వారి తెగకు చెందిన అనేక మంది పురుషులు యుద్ధంలో మృతి చెందారు. అందుకే అతడు ఒక వ్యూహాన్ని రచించుకున్నాడు. కోటలో మిగిలి ఉన్న తమ తెగవారిని కాపాడుకోవడం కోసం అతడు ఒక మోసపూరిత వ్యవహారాన్ని నడిపించాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజితో ఒక ఒప్పందం చేసుకున్నాడు. ఈ క్రమంలోనే అతడు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజితో ఇలా అన్నాడు: మీతో యుద్ధం చేసి మరణించిన వీరందరు తొందర పాటు గలవారు. నిజమైన యుద్ధ వీరులు కోటలోనే ఉన్నారు. అందుకు హజ్రత్ ఖాలిద్ రజి నీవు నాశనమైపోవుదువు గాకా! ఏం మాట్లాడుతున్నావు? అని అడిగారు. అందుకు ముజాఅ ఇలా అన్నాడు. దేవుని ప్రమాణం! నేను నిజాన్ని తెల్పుచున్నాను. కావున మీరు రండి నా జాతి ప్రజల తరుపున నాతో ఒప్పందం చేసుకోండి అని అన్నారు. మోసపూరిత మాటలు మాట్లాడినాడు. ఈ విషయం తరువాత అర్థమవుతుంది. హజ్రత్ ఖాలిద్ రజి ఆ భీకర యుద్ధంలో ముసల్మానులకు జరిగిన నష్టాన్ని చూశారు. పైగా బనూ హనీఫా తెగకు చెందిన తిరుగుబాటు దారులలో అనేకులు మరియు వారి నాయకులు అందరు యుద్ధంలోనే చనిపోయారు కావున ఇంకా ముసల్మానుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టివేయడానికి బదులుగా ఒప్పందమే ఉత్తమం అని భావించారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఖాలిద్ రజి ఒప్పందం చేసుకోవడానికి సుముఖతను చూపారు. హజ్రత్ ఖాలిద్ రజి నుండి ఒప్పంద అగీకారంను తీసుకొని ముజాఅ నేను నా తెగవారితో మాట్లాడి వస్తాను అని అన్నారు. ఆపై అతడు వారి వద్దకు వెళ్ళాడు. వాస్తవానికి కోటలో మహిళలు, పిల్లలు, నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులు తప్ప ఎవరులేరనే విషయం ముజాకు తెలుసు. అందుకే అతడు వారికి కవచాలను తొడిగించి, నేను తిరిగి వచ్చేంత వరకు ఇక్కడే నిలబడండి అని వారిని కోట గోడలపై నిలబెట్టాడు. ఆ తరువాత నెమ్మదిగా ఖాలిద్ రజి వద్దకు వచ్చి, నేను మీతో చేసుకున్న ఒప్పందానికి వారు సిద్ధముగా లేరు అని చెప్పాడు. హజ్రత్ ఖాలిద్ రజి కోట వైపు చూడగా కోటగోడలు సైనికులతో నిండి యున్నది. కవచాలను ధరింప జేసిన మహిళలను ఇతడు అక్కడ కూర్చొబెట్టి వచ్చాడు. ఆ యుద్ధం ముసల్మానులకు కూడ చాలా నష్టాన్ని కల్గించింది. యుద్ధం కూడ చాలా రోజుల వరకు కొనసాగింది. అందుకే విజయాన్ని పొంది అక్కడి నుండి

త్వరగా వెళ్ళినచో మంచిది అని వారు భావించసాగారు. రాబోవు రోజులలో ఏం జరుగబోతుందో వారికి తెలియదు. అందుకే హజ్రత్ ఖాలిద్ రజి ఎంతో సున్నితముగా వ్యవహరిస్తూ, బంగారం, వెండి, ఆయుధాలు, సగం మంది ఖైదీల నిబంధనల మేరకు సంధి చేసుకున్నారు. మరి కొన్ని కథనాలలో నాలుగవ వంతు ఖైదీలపై ఒప్పందం చేసుకున్నట్లు గలదు. ఒప్పందం తరువాత కోట గోడలు తెరిచి చూడగా అందులో మహిళలు, పిల్లలు, వృద్ధులు తప్ప మరెవరు లేకుండెను. అప్పుడు హజ్రత్ ఖాలిద్ రజి ముజాతో నీవు నన్నే మోసం చేస్తావా? నీవు నాశనమైపోతావు అని శపించారు. అందుకు అతడు వీరు నా జాతి ప్రజలు, వారిని కాపాడుకోవడం నా బాధ్యత అని, అందుకోసం నేను ఇంతకు మించి ఏమి చేయగలను అని సమాధానం ఇచ్చాడు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి గారి లేఖ హజ్రత్ ఖాలిద్ రజికు చేరింది. అందులో ప్రతి యువకుడిని హత్య చేయమనే ఆదేశం కలదు. కాని ఈ లేఖ అందడానికి ముందే హజ్రత్ ఖాలిద్ రజి వారితో సంధి చేసుకున్నారు. అందుకే వారు తమ వాగ్దానాన్ని నెరవేర్చుకున్నారు. అంతేగాని వాగ్దాన భంగం చేయలేదు. (అల్ కామిల్, ఫి త్తారీఖి, లి ఇబ్నే అసీర్, సంపుటి 2, పుట 222-223, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2006)

వారి ప్రాణాలకు రక్షణ కల్పిస్తామని అభయాన్ని ఇచ్చారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ముసల్మానుల పరిస్థితిని మరియు ఒప్పందంను గూర్చిన విషయాన్ని తెల్పుటకు హజ్రత్ అబూబకర్ రజికు ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖను చదివిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి సంతోషంతో సంతృప్తిని వ్యక్త పర్చారు. హజ్రత్ ఖాలిద్ రజి ఒప్పందం నుండి బయటపడిన తరువాత వారు రజి కోటలను తెరువమని ఆదేశించారు. అక్కడ సైనికులను నియమించారు. ఏ నిబంధనలపై సంధి చేసుకోవడం జరిగిందో ఆ నిబంధనలు ఏవి కూడ మీకు తెలియకుండా ఉండవు ఒకవేళ ఏ అంశమైన మర్చిపోయినచో అవి కూడ మీ దృష్టికి తీసుకరాబడుతాయి అని ముజాఅ ప్రమాణం చేశాడు. ఆ తరువాత కోట ద్వారాలు తెరువబడ్డాయి. చాలా పెద్ద ఎత్తున ఆయుధాలు లభించాయి. వాటినన్నింటిని హజ్రత్ ఖాలిద్ రజి వేరుగా కుప్ప చేయించారు. ఆ కోటలో లభించిన దిర్హము మరియు దీనారులను ఏకం చేయించారు. వారి కవచాలను ఏకం చేయించారు. ఆ తరువాత ఖైదీలను బయటికి తీసుకవచ్చారు వారిని రెండు భాగాలలో పంపిణి చేశారు. ఆ తరువాత యుద్ధ సంపద చిట్టీల రూపంలో పంచుకోవడం జరిగింది. కవచాలు, ఖేదీలు, బంగారం, వెండి వంటి వాటిని తూకం వేశారు, అందులో 5వ భాగాన్ని వేరు చేశారు. నాలుగు భాగాలను సైనికులలో పంపిణి చేశారు. గుర్రపు సైనికుల కోసం రెండు భాగాలను, గుర్రపు యజమానులకు ఒక భాగాన్ని నిర్ణయించారు. వాటి అన్నింటిలో నుండి కూడ ముందుగా 5వ భాగాన్ని వేరు చేయడమైనది. ఆ భాగాలన్నింటిని హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి సన్నిధికి పంపించడం జరిగింది. (అల్ ఇక్తఫా సంపుటి 2, భాగం 1, పుట 70-71 ఆలముల్ కుతుబ్ బేహ్రూత్ 1997)

ఆ తరువాత బనూ హనీఫా తెగవారు బైఅత్ చేయుటకు, ముసైల్మా ప్రవక్తుత్వంతో తమకు ఎలాంటి సంబంధం లేదని వ్యక్తపర్చుటకు ఒకచోట ఏకమైయ్యారు. వీరందరు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వద్దకు తీసుకరాబడ్డారు. అక్కడ వారందరు బైఅత్ చేశారు. వారందరు మరల ఇస్లాంను స్వీకరిస్తున్నట్లుగా ప్రకటించారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వారిలో కొంత మందిని మదీనాలో ఉన్నటు వంటి హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి పంపించారు. వీరందరు హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి చేరుకున్న తరుణంలో వీరిని చూసి మీరందరు ముసైల్మా మాటలకు ఏ విధముగా బోల్తా పడ్డారు? ఏమి చూసి ధర్మ భ్రష్టత్వంను ఎంచుకున్నారు? అని హజ్రత్ అబూబకర్ రజి ఆశ్చర్యపోయారు. అందుకు వారు ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా! మా పరిస్థితులన్ని మీకు తెలిసినవే. ముసైల్మా తనకు తాను ప్రయోజనం పొందలేక పోయాడు. తన బంధుమిత్రులకు లాభం చేకూర్చలేక పోయాడు. తన జాతి ప్రజలకు కూడ ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేక పోయాడు అని సమాధానం ఇచ్చారు. (హజ్రత్ అబూబకర్ రజి సిద్దీఖ్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్, పుట 206)

హజ్రత్ అబూబకర్ రజిగారి ఒక కలను గూర్చిన ప్రస్తావన గలదు. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ రజిను యమామకు పంపిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఒక కలను చూశారు. అందులో హాజర్ బస్తి నగరానికి చెందిన ఖర్జూర పండ్లలో నుండి కొన్ని ఖర్జూర పండ్లను హజ్రత్ అబూబకర్ రజి కు ఇవ్వడం జరుగుతుంది. వాటిలో నుండి ఒక్కదానిని వారు నోట్లో వేసుకున్నారు. కాని అది ఖర్జూర పండు రూపంలో ఉన్నటు వంటి గింజగా గుర్తించారు. ఆ ఖర్జూరం చాలా గట్టిగా ఉన్నది. ఒక విధముగా చూసినచో అది గింజ మాత్రమే. కొంత సమయం వరకు దానిని వారు రజి చంపరించారు. ఆ తరువాత దానిని ఉమ్మివేశారు. ఆ కలకు వారు రజి ఇలా అర్థం చెప్పారు. ఖాలిద్ రజికు యమన్ ప్రజలతో చాలా భీకరమైన యుద్ధం చేయవలసి ఉంటుంది. చివరికి అల్లాహ్ తాలా వారికి తప్పకుండా విజయాన్ని చేకూర్చుతాడు. (అల్ ఇక్తఫా సంపుటి 2, భాగం 1, పుట 72 ఆలముల్ కుతుబ్ బేహ్రూత్ 1997)

హజ్రత్ అబూబకర్ రజి యమామ నుండి వచ్చే వార్తల కోసం చాలా ఆతృతగా ఎదురు చూడసాగారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఖాలిద్ రజి రాయబారి వచ్చినచో వెంటనే వారు రజి అతని నుండి వార్తలను వినేవారు. ఒకరోజు హజ్రత్ అబూబకర్ రజి మధ్యాహ్న సమయంలో తీవ్ర ఎండలో బయలుదేరినారు. వారు రజి మదీనా నుండి 3 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి సరార్ పేరు గల ప్రాంతానికి వెళ్ళాలనుకున్నారు. వారి రజికు తోడుగా హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి, తులైహా బిన్ అబ్దుల్లాహ్ రజి, అదే విధముగా ముహాజిర్ మరియు అన్సార్‌లకు చెందిన కొందరు అనుచరులు ఉన్నారు. వారు రజి అబూ ఖైష్మా నజ్జారిని కలిసారు. వారిని ఖాలిద్ రజి పంపించారు. వారిని హజ్రత్ అబూబకర్ రజి చూడగానే ఓ అబూఖైష్మా! ఏ వార్తను తీసుకవచ్చావు? అని అడిగారు. అందుకు అతడు ఓరసూలుల్లాహ్ ఖలీఫా! శుభవార్తను తీసుకవచ్చాను అని తెలిపారు. అల్లాహ్ తాలా మనకు యమామపై విజయాన్ని ప్రసాదించాడు. కథకుడు మరల ఇలా తెలిపాడు: హజ్రత్ అబూబకర్ రజి ఆ వార్త వినగానే సజ్దా చేశారు.అబూఖైష్మా మరల ఇలా అన్నాడు. ఖాలిద్ రజి మీకు లేఖ వ్రాసారు అని అందించారు. హజ్రత్ అబూబకర్ రజి మరియు వారి రజికు తోడుగా ఉన్న అనుచరులు అందరు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆ తరువాత వారు రజి ఇలా అన్నారు. యుద్ధం ఎలా జరిగిందో దానిని గూర్చి నాకు తెలియజేయుము అని అడిగారు. అందుకు అబూఖైష్మా వారి రజి యుద్ధంను గూర్చి ఖాలిద్ రజి ఏమి చేశారు, ఏ విధముగా సైన్యాన్ని క్రమబద్ధీకరించారు, ముసల్మానులకు ఎంత నష్టం జరిగింది. అనుచరులలో ఎంత మంది అమరులైనారు అనే విషయాలను గూర్చి చాలా వివరముగా తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ చదివారు. వారు కరుణించ బడడం కోసం దుఆ చేశారు. అబూ ఖైష్మా మరల ఇలా తెలిపారు: ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా! మేము మారుమూల గ్రామాలకు చెందిన వారము. వారు మమ్ములను ఓడించారు. మా ఇష్టానికి భిన్నముగా వారు వ్యవహరించారు. ఆ తరువాత అల్లాహ్ మాకు వారిపై విజయాన్ని ప్రసాదించాడు అని చెప్పారు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. నేను కూడ ఒక కలను చూశాను, దానిని నేను కూడ అయిష్టముగానే చూడసాగాను. ఖాలీద్ కు భీకరయుద్ధం చేయవలసి వస్తుందని నేను ముందుగానే అర్థం చేసుకున్నాను. బహుశా ఖాలిద్ వారితో సంధి చేసుకోకుండా ఉండవలసింది. వారిని ఖడ్గపు పదునుకు బలి చేయవలసింది. వారి వలన అంత మంది వీరమరణం పొందిన తరువాత వారికి జీవించే హక్కు ఎక్కడ ఉన్నది. మరల ఇలా తెలిపారు. ముసైల్మా కజ్జాబ్‌కు సహకరించిన వారందరు ప్రళయ దినము వరకు పరీక్షించబడుతూనే ఉంటారు. ఒకవేళ అల్లాహ్ కాపాడినచో అది వేరు. ఆ తరువాత యమామ ప్రజల బృందం హజ్రత్ ఖాలిద్ రజితో పాటు హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి చేరుకున్నారు. (అల్ ఇక్తఫా సంపుటి 2, భాగం 1, పుట 72-73ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1997)(ఫ్రాంగ్ సీరత్ పుట 172, జవాహిర్ అకాడమి కరాచి 2004)

మృతుల సంఖ్యను గూర్చి ఈ క్రింది కథనాలు గలవు. ఈ యుద్ధంలో మృతి చెందిన శత్రువుల సంఖ్య సుమారు 10వేలని, మరొక కథనములో

21వేల మంది అని పేర్కొనడం జరిగింది. ముసల్మానుల విషయానికి వచ్చినచో 500 ల నుండి 600ల వరకు అమరులైనట్లుగా పేర్కొనబడింది. మరి కొన్ని కథనాలలో యమామ యుద్ధంలో అమరులైన ముసల్మానుల సంఖ్య 700లని, 1200లని, 1700లని కూడ పేర్కొనడం జరిగింది.

(అల్ బిదాయతు వన్నిహాయతు సంపుటి 3 భాగం 6, పుట 321, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)(ఫతూహుల్ బల్దాన్‌లి ఇమామ్ అబిల్ హసన్ అహ్మద్ బిన్ యహయాఅల్ బిలాజరి పుట 63, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2000)

మరొక కథనం ప్రకారం ఈ యుద్ధంలో 700లకు పైబడిన ఖుర్‌ఆన్ కంఠస్థం చేసిన అనుచరులు అమరులైనారని గలదు. (ఉమ్దతుల్ ఖారి షరహ సహి బుఖారి కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్‌ఆన్ బాబ్ జమఅఉల్ ఖుర్‌ఆన్ సంపుటి 20, పుట 23 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001)

ఆ అమరులైన వారిలో ప్రముఖ అనుచరులు మరియు ఖుర్‌ఆన్ కంఠస్థం చేసిన అనుచరులు కూడ ఉన్నారు. వారి స్థాయి, గౌరవం ముసల్మానులలో చాలా ఉన్నతముగా ఉండేది. వారి వీరమణం చెరపని గాయాన్ని మిగిల్చింది. కాని ఆ ఖుర్‌ఆన్ కంఠస్థుల వీరమరణమే తరువాత ఖుర్‌ఆన్‌ను ఒక గ్రంథరూపంలో సమకూర్చుటకు కారణమైనది.

ఆ అమరులలో కొందరి ప్రముఖుల పేర్లు ఈ విధముగా గలవు: హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ రజి, హజ్రత్ అబూ హుజైఫా బిన్ ఉత్బా బిన్ రబిఆ రజి, హజ్రత్ సాలిం మౌలా బిన్ అబూ హుజైఫా రజి, హజ్రత్ ఖాలిద్ బిన్ ఉసయ్యద్ రజి, హజ్రత్ హకం బిన్ సయీద్ రజి, హజ్రత్ తుఫైల్ బిన్ అమ్రి వదూసి రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి సోదరుడు హజ్రత్ సాయిబ్ బిన్ అవామ్ రజి, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హారిస్ బిన్ ఖైస్ రజి, హజ్రత్ అబ్బాద్ బిన్ హారిస్ రజి, హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి, హజ్రత్ మాలిక్ బిన్ ఔస్ రజి, హజ్రత్ సురాఖ బిన్ కఅబ్ రజి, హజ్రత్ మఅన్ బిన్ అద్ది రజి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రసంగీకులైన హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ బిన్ షమ్మాస్ రజి, హజ్రత్ అబూ దజాన రజి, దాంబికుల నాయకుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ యొక్క విశ్వాస పాత్రుడైన కుమారుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ రజి మరియు హజ్రత్ యజీద్ బిన్ సాబిత్ ఖజ్‌రుజి రజిలు.

(ఫతూహుల్ బల్దాన్ సంపుటి 124-126, ప్రచురణ మోఅస్ససతుల్ మాఅరుఫ్ బేహ్రూత్ 1987)

కొందరు చరిత్ర కారుల దృష్టిలో యమామ యుద్ధం హిజ్రి 12వ సంవత్సరం రబీఉల్ అవ్వల్ మాసంలో జరిగిందని పేర్కొన్నారు. మరి కొన్ని కథనాల ప్రకారం హిజ్రి 11 వ సంవత్సరపు చివరిలో జరిగిందని పేర్కొన్నారు. ఈ రెండు కథనాలను కలిసి చూసినచో ఈ యుద్ధం హిజ్రి 11వ సంవత్సరపు చివరిలో ప్రారంభమైహిజ్రి 12 వ సంవత్సరపు ప్రారంభ కాలములో ముగిసింది అని చెప్పవచ్చును. (అల్ బదాయతు వన్నిహాయతు సంపుటి 3, పుట 322, భాగం 6, హిజ్రి 11వ సంవత్సరం దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఈ విధముగా తెలిపారు:

" ప్రవక్తుత్వ ప్రకటన చేసినవారితో అనుచరులు యుద్ధం చేయడానికి గల ప్రధాన కారణం వారందరు ఇస్లామీయ ప్రభుత్వానికి వ్యతిరేకముగా తిరుగుబాట పట్టారు. అంతేగాకా ఇస్లామీయ ప్రభుత్వానికి వ్యతిరేకముగా యుద్ధాన్ని ప్రటించారు. .. ముసైల్మా స్వయముగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే హుజూర్ (స) ఒక లేఖ వ్రాస్తూ అందులో అరబ్ కు చెందిన సగం భూభాగము ఖురైష్‌లదని, సగం భూభాగం మాది అని నాకు తెలుపడం జరిగింది అని పేర్కొన్నాడు. అంతేగాకా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత అతడు హజర్ మరియు యమామలో గతంలో నియమించబడిన పర్యవేక్షకుడు సుమామ బిన్ ఉసాల్‌ను అక్కడి నుండి తొలిగించి తిరిగి పంపించారు. ఆపై స్వయముగా తనను పర్యవేక్షకుడిగా ప్రకటించుకున్నాడు. ఆపై అతడు ముసల్మానులపై దాడి చేయడం మొదలు పెట్టాడు. అదే విధముగా మదీనాకు చెందిన ఇద్దరు అనుచరులైన హబీబ్ బిన్ జైద్ రజి మరియు అబ్దుల్లాహ్ బిన్ వహబ్ రజిలను ఖైదీ చేశాడు. ఆపై వారిని బలవంతంగా తన ప్రవక్తుత్వాన్ని ఒప్పించుకోవడానికి ప్రయత్నించాడు. అబ్దుల్లాహ్ బిన్ వహబ్ మాత్రం భయంతో అతని మాటను అంగీకరించాడు. కాని హబీబ్ బిన్ జైద్ రజి అతని మాటను అంగీకరించకుండ తిరస్కరించాడు. అందువలన ముసైల్మా అతని ఒక్కొక్క అవయవాన్ని ముక్కలు ముక్కలుగా కోసి చివరికి మంటలోవేసి తగలబెట్టాడు. అదే విధముగా యమన్‌లో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన అధికారులలో కొందరిని బంధించాడు. మరి కొందరికి కఠినమైన శిక్షలను విధించాడు. అదే విధముగా తిబ్రి ఈ విధముగా పేర్కొన్నాడు: అస్వద్ అన్సి కూడ తిరుగుబాటు పతాకంను ఎగరవేశాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన అధికారులను ఇబ్బందులకు గురి చేశాడు. వారి నుండి జకాత్ నగదును దోచుకోవాలని ఆదేశించాడు. అదే విధముగా అతడు సనాఅ ప్రాంతంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన షహర్ బిన్ బాజాన్ అనే అధికారిపై దాడి కూడ చేశాడు. చాలా మంది ముసల్మానులను హత్య చేశాడు. దోచుకున్నాడు. గవర్నర్‌ను హత్య చేయించాడు. వారిని హత్య చేయించిన తరువాత వారి ముస్లిం మహిళలను బలవంతముగా వివాహం చేసుకున్నాడు. బనూ నజరాన్ తెగ వారు కూడ తిరుగుబాటు చేశారు వారు కూడ అస్వద్ అన్సీతో కలిసి పోయారు. వారు కూడ ఇద్దరు అనుచరులు అమర్ బిన్ సయీద్ రజి మరియు ఖాలిద్ బిన్ సయీద్ రజి లను ఆయా ప్రాంతాల నుండి వెళ్ళగొట్టారు.

ఈ ఘటనలన్నింటిని చూసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమాజంలో నుండి ప్రవక్తుత్వ ప్రకటన చేసినందుకు గాని, లేదా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ధర్మంను విస్తరింప జేసినందుకు గాని వారితో పోరాటం చేయలేదని, వారు ఇస్లామీయ ధర్మశాస్త్రాన్ని రద్దు చేస్తూ తమ చట్టాలను అమలు పర్చడం, పైగా తమ తమ ప్రాంతాలలో అధికారిక ప్రకటనలు చేయడం, కేవలం అధికారిక ప్రకటనలు చేయడమే గాకుండా అనుచరులను హత్య చేయడం వంటివి చేసినందుకే వారితో అనుచరులు యుద్ధం చేశారని తెలుస్తుంది. "

(మౌలాన మౌదీది సాహెబ్ గారి సంచిక " ఖాదియాని సమస్య" కు సమాధానం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 24, పుట 12-14)

ఇస్లామీయ ప్రభుత్వాలపై దాడులు చేశారు. ఏర్పాటు చేసిన ఇస్లామీయ ప్రభుత్వాలకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేస్తూ తమ స్వతంత్రం కోసం ప్రకటనలు చేశారు. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు:

"హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత...... అరబ్‌కు చెందిన గ్రామీణ ప్రాంత ప్రజలు ధర్మభ్రష్టతను అవలంభించారు. అలాంటి క్లిష్ట సమయంను గూర్చి హజ్రత్ ఆయిషా సిద్దీఖ రజి ఈ విధముగా వివరించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించారు. కొందరు అసత్య ప్రవక్తుత్వ వాదులు పుట్టుకొచ్చారు. కొందరు నమాజ్‌ను వదిలి పెట్టారు. తమను తాము మార్చుకున్నారు. ఇలాంటి పరిస్థితులలో, అట్టి సమస్యాత్మక సమయంలో నా తండ్రి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫా మరియు ఉత్తరాధికారిగా బాధ్యతలు చేపట్టారు. నా తండ్రికి వచ్చిన కష్టాలు, సమస్యలు ఒకవేళ కొండలకు గుట్టలకు వచ్చినచో అవి తట్టుకోలేక బూదిగా మారిపోయేవి. ఇప్పుడు ఆలోచించి చూడండి. కష్టాలు గుట్టలు గుట్టలు గా వచ్చి పడిన కూడ ధైర్యాన్ని, సహసాన్ని వదులు కోలేదు. ఇది ఒక సాధారణ వ్యక్తికి సాధ్యమయ్యేది కాదు. ఈ స్థిరత్వం సత్యతను కోరుకుంటుంది. ఆ సత్యతను సిద్దీఖ్ రజి చూపించారు. మరొకరు ఈ ఆపదను తట్టుకునేవారు కాదు. అనుచరులందరు ఆ సమయంలో అక్కడే ఉన్నారు. ఎవరు కూడ దీనిని తన హక్కుగా భావించలేదు. నిప్పు అంటుకోవడాన్ని అందరు గమనించారు. కావున ఆ మంటలో ఎవరు పడగలరు. ఆ స్థితిలో హజ్రత్ ఉమర్ రజి వెంటనే వారి రజి చేతిపై బైఅత్ చేశారు. ఆ తరువాత ఒకరి తరువాత మరొకరు బైఅత్ చేశారు. వారి సత్యతయే వారిని ఈ కష్ట కాలంను వారి నుండి దూరం చేసింది. ఆ దుష్టులను నాశనం చేసింది. ముసైల్మా వద్ద ఒక లక్ష సైన్యం ఉన్నది. అతని సమస్యలు ధర్మ బద్ధమైన సమస్యలు. "

అబాఅత్ అనగా ధర్మశాస్త్ర రూపంలో సరైన, సమంజసమైన

వస్తువు అని అర్థం. (ఉర్దు నిఘంటువు చారిత్రక విధానాలు, అబాహత్ అనే పదం) ప్రజలు అతడు వినిపించే నమ్మశక్యమైన మాటలకు పడిపోయే వారు. ఎన్నో అధర్మ అంశాలను కూడ అతడు ధర్మబద్ధమైనవిగా ప్రకటించే వాడు. అనేక తప్పుడు ఆంశాలను కూడ ఒప్పుగానే ప్రకటించాడు. గతంలో ఈ ఆంశాలను గూర్చి కూడ చర్చించడం జరిగింది. మొత్తానికి మరల ఇలా తెలిపారు: "ప్రజలు అతడు చెప్పే విషయాలను నమ్మశక్యమైనవిగా భావించి అతనితో కలిసిపోయారు. కాని అల్లాహ్ తాలా తన ఉనికికి నిదర్శనాన్ని ఇచ్చాడు. సమస్యలన్నింటిని సులభతరం చేశాడు. "

(మల్ఫూజాత్ సంపుటి 1, ఉట 378-379)

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెలిపారు: "పరిశోదకుల దృష్టిలోకి ఆంశం లేదు. వారు రజి ఖిలాఫత్ బాధ్యతలు చేపట్టిన సమయం భయంతో మరియు సమస్యాత్మకతతో కూడినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ఈ సమస్యలు ఇంకా పెరిగిపోయాయి. చాలా మంది దాంభికులు ధర్మభ్రష్టతను అవలంభించారు. ధర్మభ్రష్టుల నోర్లు లేచాయి. మోసపూరితమైన ఒక వర్గం ఏకంగా ప్రవక్తుత్వ ప్రకటనే చేసింది. మారుమూల గ్రామీణ ప్రజలందరు అతని చుట్టుచేరారు. అలా ముసైల్మా కజ్జాబ్ చుట్టూ ఒక లక్ష మంది మోసగాళ్ళు, దుష్టులతో కూడిన సైన్యం ఏర్పడింది. అలజడులు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. కష్టాలు పెరిగి పోయాయి. సమస్యలు చుట్టు ప్రక్కల నుండి సుదూర ప్రాంతాల వరకు వ్యాపించాయి. విశ్వాసులపై ప్రకంపనాలు వచ్చి పడ్డాయి. ఆ సమయంలో ప్రజలందరు పరీక్షించబడ్డారు. భయాందోళనలను, స్పృహను కోల్పోయే స్థితులు వచ్చాయి. విశ్వాసుల గుండెలలో అగ్ని జ్వాలలు ఎగిసి పడసాగాయి. లేదా వారు కత్తితో కోయబడినట్లుగా ఉన్నారు. కొన్ని సార్లు అత్యుత్తమ మహోన్నతులు (సల్లల్లాహు అలైహి వసల్లం ) వారి నుండి దూరమైనందుకు మరి కొన్ని సార్లు వారిని కాల్చి బూడిద చేస్తున్న అలజడుల వలన వారు ఏడ్చేవారు. శాంతి పూరిత పరిస్థితులే కనిపించేవి కావు. అల్లరులను సృష్టించు వారు కుళ్ళిపోవడంతో విసిరి పారేసిన కూరగాయల కుప్పల వలే ఏకమయ్యారు. విశ్వాసులలో భయం మరియు ఆందోళన ఇంకా పెరిగిపోయాయి. మనస్సు ఆందోళన చెందుతూ, దిక్కుతోచని స్థితికి చేరుకున్నది.

ఇలాంటి (భయంకర) స్థితిలో (హ్రజత్ ) అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు బాధ్యతలు చేపట్టారు మరియు (హ్రజత్) ఖాతమున్నబియ్యీన్ (స) ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. దాంబికులు, అవిశ్వాసులు, ధర్మభ్రష్టులు మొ॥ వారి వ్యవహారాలను, నడవడికను వారు పసిగట్టారు. వాటిని చూసి వారు రజి బాధ పడ్డారు. వారు రజి నిర్విరామంగా ఏడుస్తూనే ఉండేవారు. వారి కన్నుల నుండి కన్నీటి ధారలు ఏరులుగా ప్రవహించేవి. వారు ( రజియల్లాహు అన్‌హు) (తమ) అల్లాహ్‌తో ఇస్లాం మరియు ముసల్మానుల బాగోగులను గూర్చి దుఆలు చేసేవారు.

(హ్రజత్) ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా ఉల్లేఖించారు. వారు రజి ఇలా తెలిపారు. నా తండ్రి ఖలీఫాగా బాధ్యతలు చేపట్టిన తరువాత అల్లాహ్ తాలా వారికి నాయకత్వంను అనుగ్రహించినపుడు ఖిలాఫత్ ప్రారంభ కాలంలో వారు అన్ని రకాల అలజడులను, ఆపదలను, అసత్య ప్రవక్తుత్వ వ్యక్తుల ఆగడాలను, దాంభికులు, ధర్మభ్రష్టుల తిరుగుబాటులను చూశారు. వారిపై ఎన్ని సమస్యలు వచ్చి పడ్డాయనగా, ఒకవేళ అవి పర్వతాలపై పడినచో అవి వెంటనే బూడిదల మారిపోయేవి. నేలలో కలిసి పోయేవి. కాని వారికి మాత్రం ప్రవక్తల లాంటి సహనాన్ని అనుగ్రహించడం జరిగింది. చివరికి అల్లాహ్ సహాయ సహకారాలు అందాయి. అసత్య ప్రవక్తలు హత్య చేయబడ్డారు, ధర్మభ్రష్టులు నాశనమైపోయారు. విపత్తులు దూరమైపోయాయి. సమస్యలు తొలిగిపోయాయి. వ్యవహారాలు పరిష్కరించ బడ్డాయి. ఖిలాఫత్ వ్యవస్థ పటిష్టం చేయబడింది. అల్లాహ్ విశ్వాసులను ఆపదల నుండి కాపాడినాడు. వారి ఆందోళన కర స్థితులను శాంతియుత స్థితులుగా మార్చినాడు. వారి కోసం వారి ధర్మాన్ని పటిష్టం చేశాడు. ఒక లోకాన్నే సత్యంపై నిలిపాడు. అల్లరి మూకల ముఖాలను మాడ్చి మసి చేశాడు. తన వాగ్దానంను పూర్తి చేశాడు. తన దాసుడు (హ్రజత్ అబూబకర్) సిద్దీఖ్ రజికు సహాయ సహకారాలను అందించాడు. విగ్రవీగిన నాయకులను, విగ్రహాలను నాశనం చేశాడు. అవిశ్వాసుల గుండెలలో ధడ పుట్టించాడు. వారు నీరుకారిపోయారు. (చివరికి) వారు ప్రాయశ్చిత్తం చేసుకొని తిరిగి వచ్చారు. ఇదే పౌరుషం గల దేవుని వాగ్దానం, అతడు సత్య వంతులందరి కంటే గొప్ప సత్యవంతుడు. కావున ఆలోచించండి. ఖిలాఫత్ వాగ్దానంను అతడు పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం (హ్రజత్ అబూబకర్ ) సిద్దీఖ్ రజి ఉనికిలో ఎలా పూర్తి చేశాడో చూడండి. "

(సిర్రుల్ ఖిలాఫతు, ఉర్దూ అనువాదం పుట 47-50 ప్రచురణ నజారత్ ఇషాఅత్)

మరల హ్రజ్రల్ ఖాలిద్ రజిను గూర్చి ఇలా తెలిపారు. హ్రజత్ ఖాలిద్ రజి యమామ యుద్ధాన్ని ముగించుకొని అక్కడ విశ్రాంతి తీసుకుంటుండగానే హ్రజత్ అబూబకర్ రజి వారిని ఇరాక్ వైపు బయలు దేరమని లేఖ వ్రాసారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2 పుట 307 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2012)

మరొక కథనములో ఈవిధముగా గలదు. హ్రజత్ అలా బిన్ హ్రమీ రజి హ్రజత్ అబూబకర్ రజి ను సైన్యాన్ని పంపించమని కోరారు. వారు రజి ఖాలిద్ బిన్ వలీద్ రజికు ఒక లేఖ వ్రాసారు. అందులో యమామ నుండి అలాఅ వైపు ఎంత త్వరగా వీలుంటే అంత త్వరగా వెళ్ళుము, వారికి సహాయంను అందించుము అని పేర్కొన్నారు. ఖాలిద్ రజి వారి వద్దకు చేరుకున్నారు. హుతమ్‌ను హత్య చేశారు. అలాఅతో కలిసి ఖుత్ ను ముట్టడించారు. ఖుత్ అనేది బహ్రైన్‌లోని అబ్దుల్ ఖైస్‌కు చెందిన తెగవారి కోట భవనాలు. ఆ ప్రాంతంలో చాలా అధిక సంఖ్యలో ఖర్జూరాలు గలవు. ఆ తరువాత హ్రజత్ అబూబకర్ రజి ఖాలిద్ రజిను ఇరాక్ వైపు బయలుదేరమని ఆదేశించారు. కావున వారు బెహ్రైన్ నుండి ఇరాక్‌కు బయలు దేరినారు. (ఫతూహుల్ బల్దాన్ బిలాజరి అనువాదం, పుట 135, ప్రచురణ నఫీస్ అకాదమి కరాచి) (ముఆజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 433)

ముజాఅ బిన్ మురారా కుమార్తే హ్రజత్ ఖాలిద్ రజి వివాహం చేసుకున్న విషయంను గూర్చి ప్రశ్నలు తలెత్తాయి. ఈ ఆంశంను గూర్చి చారిత్రాత్మక పుస్తకాలలో మరియు జీవితాంశ గ్రంధాలలో ఈ విధముగా పొందుపర్చడం జరిగింది. యమామ యుద్ధం ముగిసిన తరువాత బనూ హనీఫా తెగలో ప్రాణాలతో మిగిలి ఉన్న వారితోఒప్పందం చేసుకున్న తరువాత హ్రజత్ ఖాలిద్ రజి వివాహం చేసుకున్నారు. దాని ప్రస్తావన ఈ విధముగా గలదు. చరిత్ర కారుల ప్రకారం హ్రజత్ అబూబకర్ రజికు ఆ వివాహంను గూర్చి తెలియగానే హ్రజత్ అబూబకర్ రజి హ్రజత్ ఖాలిద్ రజి పట్ల కోపాన్ని చూపించారు. కాని హ్రజత్ ఖాలిద్ రజి పూర్తి వివరాలను వివరిస్తూ లేఖ వ్రాసి పంపగా హ్రజత్ అబూబకర్ రజికు హ్రజత్ ఖాలిద్ రజి పై ఉన్నటు వంటి కోపం దూరం కాసాగింది. ఆ వివరణల ప్రకారం సంధి కుదుర్చుకున్న తరువాత ఖాలిద్ రజియల్లాహ్ అన్‌హు ముజాఅతో తన కుమార్తేను ఇచ్చి తనకు వివాహం చేయమని అడిగారు. ముజాఅకు మాలిక్ బిన్ నువైరహ్ భార్యఅయినా లైలా ఉమ్మే తైమీమ్ ఘటన మరియు హ్రజత్ అబూబకర్ రజి హ్రజత్ ఖాలిద్ రజి పట్ల కోపంగా ఉన్నారనే విషయం తెలిసింది. అందుకే వారు మీరు కొన్ని రోజులు ఎదురు చూడండి. మీరు నా నడ్డి విరుచుటకు చూస్తున్నారు. పైగా మీరు హ్రజత్ అబూబకర్ రజి నుండి తప్పించుకోలేరు అని అన్నాడు. కాని హ్రజత్ ఖాలిద్ రజియల్లాహ్ తాలా అన్‌హు మాత్రం ముందుగా నీవు నీ కుమార్తే వివాహం నాతో జరిపించుము అని అదేశించారు. హ్రజత్ అబూబకర్ రజి యమామ నుండి వచ్చే వార్తల కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూడసాగారు. పైగా వారు హ్రజత్ ఖాలిద్ రజి పంపే వార్తల కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూడసాగారు. ఒకరోజు వారు సాయంత్రం వేళ ముహాజిర్లు మరియు అన్సార్‌ల ఒక బృందంతో ఒక ప్రాంతానికి చేరుకోని అక్కడ హ్రజత్ ఖాలిద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి రాయబారి కోసం వేచి ఉండగా, ఆ తరుణంలో రాయబారి అయినా అబూ ఖైసమా కలిసాడు. వారిని చూడగానే హ్రజత్ అబూబకర్ రజి నీవు ఏ వార్తను తీసుకవచ్చావు? అని అతనిని అడుగగా, అతడు శుభవార్తను తీసుకవచ్చాను. ఓ రసూలుల్లాహ్ ఖలీఫా గారు! అల్లాహ్ తాలా మనకు యమామాపై విజయాన్ని ప్రసాదించాడు అని తెల్పుచూ హ్రజత్ ఖాలిద్ గారి ఈ లేఖను

తీసుకోండి అని అందించాడు. హజ్రత్ అబూబకర్ రజి వెంటనే దేవునికి కృతజ్ఞతలతో కూడిన సజ్దా చేశారు. ఆపై నాకు ఆ యుద్ధంను గూర్చి వివరముగా తెల్పుము అని అడిగారు. ఈ అంశంను గూర్చి ఇంతకు ముందే ఒక కథనము వచ్చింది. మొత్తానికి ఖైసమా పూర్తి వివరముగా తెలియజేశాడు. ఖాలిద్ రజి ఏమి చేశాడు, ఏ విధముగా యుద్ధాన్ని ప్రారంభించాడు. ఏ ఏ అనుచరులు అమరులైనారు, ఏ విధముగా ముసల్మానులు శత్రువులను ఎదురించారు, మనకు అలవాటు లేని కొన్ని విషయాలను కూడ మనకు అలవాటు చేశారని కూడ వివరించాడు.

ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి గారి వివాహ ప్రస్తావన వచ్చింది. హజ్రత్ అబూబకర్ రజి వారికి ఒక లేఖను వ్రాసారు. ఓ ఖాలిద్ కుమారుడా! నీకు పెళ్ళి చేసుకోవాలనిపించిందా?. నీ ప్రాంగణంలో ఇంకా 1200ల మంది ముసల్మానులు రక్తం ఎండిపోలేదు. మరోవైపు ముజాఅ నిన్ను మోసం చేస్తూ నీతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. వాస్తవానికి అల్లాహ్ తాలా వారిపై నీకు పూర్తి స్థాయిలో ఆధిపత్యాన్ని ఇచ్చాడు. ముజాఅతో ఒప్పందం చేసుకోవడం, మరియు అతని కుమార్తెతో వివాహం చేసుకోవడం వంటివి వాటి వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా హజ్రత్ అబూబకర్ రజి తన పై కోపంగా ఉన్నట్లుగా హజ్రత్ ఖాలిద్ రజికు వార్త తెలిసింది. అందుకు వారు రజి హజ్రత్ అబూబకర్ రజికు సమాధానంగా ఒక లేఖను వ్రాసారు. అందులో తన అభిప్రాయాన్ని, సిద్ధాంతాలను గూర్చి వివరించారు. హజ్రత్ ఖాలిద్ రజి ఇలా వ్రాసారు: అమ్మా బాఅద్! ధర్మప్రమాణం! పూర్తి స్థాయిలో విజయం లభించనంత వరకు, పూర్తి స్థాయిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనంత వరకు నేను వివాహం చేసుకోలేదు. నేను మదీనాలో నుండి సంబంధాన్ని పంపిన తిరస్కరించలేనటు వంటి వ్యక్తి కుమార్తెను వివాహం చేసుకున్నాను. క్షమించండి!. నేను నా వైపు నుండి సందేశంను పంపడానికే ప్రాధాన్యతను ఇచ్చాను. ఒకవేళ మీకు ఈ సంబంధం ధార్మిక మరియు ప్రాపంచిక పరంగా ఏవిధముగా ఇష్టం లేకున్న కూడ నేను మీరు కోరుకున్నట్లుగా నడుచుకోవడానికి సిద్ధముగా ఉన్నాను. ఇక మృతుల విషయానికి వచ్చినచో ఒకవేళ ఎవరి బాధైన లేక దు:ఖమైన గాయపడిన వారిని బాగు చేసినచో లేదా చనిపోయిన వారిని తిరిగి తీసుకవచ్చినచో నేను కూడ బాధపడుతాను, దు:ఖిస్తాను. తద్వారా గాయపడిన వారు బాగుపడతారు, చనిపోయినవారు తిరిగి వస్తారు. నేను ఏవిధముగా యుద్ధం చేశాననగా, జీవితంపై ఆశలు వదిలేశాను. మరణం తథ్యమని భావించాను. ఇకపోతే ముజాఅ మోసానికి వచ్చినచో నేను తీసుకున్న నా నిర్ణయంలో ఎలాంటి పొరపాటు లేదు. అదే విధముగా నాకు గోప్యమైన విషయాల విజ్ఞానం లేదు. జరిగిన దానిని చూసినచో అల్లాహ్ తాలా ముసల్మానులకు మేలు చేసినాడు. వారిని భూ మండలానికి వారసులను చేశాడు. అంతిమ ప్రతిఫలము ధర్మనిష్టాపరులకే దక్కుతుంది. ఈ లేఖ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హుకు చేరగా, వారి కోపం నెమ్మది నెమ్మదిగా మాయమైపోయింది. ఖురైష్‌ల ఒక బృందం హజ్రత్ ఖాలిద్ రజి గారి ఈ లేఖను తీసుకవచ్చింది. వారు కూడ హజ్రత్ ఖాలిద్ రజిను మన్నించమని కోరగా హజ్రత్ అబూబకర్ రజి మీరు సత్యం పలుకుచున్నారని అన్నారు. ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి చెప్పిన సమాధానంను, క్షమాపణలను స్వీకరించారు. (అల్ ఇక్తిఫా సంపుటి 2, భాగం 1, పుట 69-70 ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1997)(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం, పుట 367-368)

మిగిలిన అంశాలు ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించబడును. ధర్మభ్రష్టుల కథనాలు ఇక్కడితో ముగిసాయి.

| అహదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రస్రిహిల్ అజీజ్ గారి పర్యటనలు:(24 జూన్2013, సోమవారం భాగం 3)**

ఎలాక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియాలో మస్జిద్ బైతుల్ సుబ్‌హాన్ యొక్క శంకుస్థాపన మరియు మస్జిద్ బైతుల్ అతా యొక్క ప్రారంభోత్సవ వార్తలు:

"మస్జిద్ బైతుల్ సుబ్‌హాన్ మార్ఫెల్‌డెన్‌కు చెందిన శంకుస్థాపన మరియు మస్జిద్ బైతుల్ అతా ఫ్లోర్‌షేమ్ యొక్క ప్రారంభోత్సవంను గూర్చి ఎలాక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియాలో వచ్చిన వార్తలు ఈ విధముగా గలవు:

ఫ్రాంక్‌ఫోర్టర్ రేన్డ్‌స్కో వార్త పత్రికలో మస్జిద్ బైతుల్ సుబ్‌హాన్ శంకుస్థాపనను గూర్చి ఈ విధముగా వివరణాత్మముగా కథనం ప్రచురించ బడింది. ఇందులో జర్మనీ జమాఅత్‌కు చెందిన చరిత్రను గూర్చి ప్రస్తావించడం జరిగింది. మస్జిద్‌ను గూర్చి సమాచారంను కూడ ప్రచురించారు. 16 మీటర్ల ఎత్తులో మీనార్ ఉన్నదని, నగరానికి చెందిన అనేక మంది ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారని తెలిపారు. అదే విధముగా నగరపు మేయర్ గారు జమాఅత్ యొక్క ఇంటిగ్రేషన్ కొరకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాకుండా మస్జిద్ నిర్మాణ విషయంలో రాజకీయ పార్టీలన్నియు ఏకాభిప్రాయానికి వచ్చాయని కూడ తెలిపారు.

వార్త పత్రిలో మరల ఈ విధముగా ప్రచురించారు: ఖలీఫతుల్ మసీహ్ తమ ప్రసంగంలో విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. వారు ప్రేమాభిమానం మరియు శాంతి అనే శీర్షికనే ప్రధానం చేసుకొని ప్రసంగించారు. వారు ఇలా అన్నారు: శాంతి స్థాపనలో ముఖ్య పాత్ర పోషించునట్టి అంశాలలో ఇంటిగ్రేషన్ కూడ ఒకటి. మస్జిద్ నిర్మాణం కోసం అనుమతినిచ్చినందుకు ఖలీఫతుల్ మసీహ్ కృతజ్ఞతలు తెలిపారు:

ఫ్రాంక్‌ఫోర్టర్ నేహుప్రెస్ వార్త పత్రిక ఈ విధముగా ప్రచురించింది: మస్జిద్ బైతుల్ సుబ్‌హాన్ శంకుస్థాపనను గూర్చిన కథనాన్ని ప్రచురిస్తూ ఇలా వ్రాసారు: ఈ రోజు మార్ఫెల్డెన్ అహ్మదియ్య జమాఅత్ కొరకు చాలా ప్రత్యేకమైన, ప్రధానమైన రోజు. పిల్లలకు చాలా అందమైన దుస్తువులను ధరింపజేశారు. అనేక ధార్మిక పాటలను గుర్తుచేయించారు. రెండు వేరు వేరు ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. ఒక ప్రాంగణం పురుషుల కొరకు మరొక ప్రాంగణం స్త్రీల కొరకు. ఈ ఏర్పాట్లన్నియు ఈ ప్రాంతంలో మస్జిద్‌కు శంకుస్థాపన చేయడం కోసం ఏర్పాటు చేశారు. కాని అన్నింటిని మించిన సంతోషకరమైన విషయమేమనగా, వర్తమాన ఖలీఫా మిర్జా మస్రూర్ అహ్మద్ గారు స్వయముగా విచ్చేశారు. ఖలీఫతుల్ మసీహ్ జర్మనీకి వచ్చిన శుభసందర్భములో మస్జిద్‌కు శంకుస్థాపన చేయు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నిజానికి మస్జిద్ నిర్మాణ పనులు చేపట్టడానికి ఇంకా కొంత సమయం పట్టబోతుంది. మరల వార్త ఈ విధముగా వ్రాసారు: ఖలీఫతుల్ మసీహ్ తమ ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు ఇక్కడి అహ్మదీయ్య యవకులు జర్మనీ సమాజంలో మరియు సొసైటీలో ఎంతగా లీనమైపోయారనగా నేడు వారు కూడ జర్మనీయుల వలే కనిపించసాగారు. ఖలీఫతుల్ మసీహ్ ఇక్కడ స్థిరపడిన వారికి జర్మనీ ప్రజలతో మమేకం కావాలని ప్రత్యేకముగా సూచించారు.

ఖలీఫతుల్ మసీహ్ తమ ప్రసంగంలో ఈ నగరపు చరిత్రను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు: ఇక్కడ ధార్మిక పరంగా పీడించ బడిన మరియు బాధించబడిన వారు వలస వచ్చి స్థిరపడ్డారు. కావున ఈ నగరం శాంతి మరియు సామరస్యతల కొరకు ఒక ఉదాహరణగా నిలిచింది. అదే విధముగా ప్రొటెస్టెంట్ క్రైస్తవులపై దాడులు జరిగినప్పుడు కూడ వారికి కూడ ఈ నగరం ఆభయానిచ్చింది. అదే విధముగా తమ

| అహదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

దేశంలో పీడించబడిన, బాధింపబడిన అహ్మదియ్య ముస్లింలకు కూడ జీవించడానికి ఈ నగరం అభయానిచ్చింది.

ఆ తరువాత ఖలీఫతుల్ మసీహ్ గారు అన్నింటి కంటే ముందుగా మస్జిద్‌కు శంకుస్థాపన చేసి, దుఆ చేయించారని చివరిలో సంక్షిప్తముగా వ్రాసారు.

మేన్ తౌనస్ కురీఅర్ పత్రిక జూన్ 25వ తేదిన మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమమును గూర్చి " మస్జిద్ అతా యొక్క అధికారిక ప్రారంభోత్సవం" అనే శీర్షికతో ప్రచురించింది.

వార్త పత్రిక ఈ విధముగా ప్రచురించింది:ఈ మస్జిద్ నిర్మాణ పనులు ఒక సంవత్సరం పాటు కొనసాగిన తరువాత పూర్తిగా సిద్ధమైనది. నిన్నటి సాయంత్రం మస్జిద్ అతాను అధికారికంగా ప్రారంభించారు. ఉదయం నుండే జమాఅత్ సభ్యులు సాయంత్రం నిర్వహించే కార్యక్రమం కోసం ఏర్పాట్లు చేయసాగారు. సాయంత్రం వరకు సుమారు 300ల మంది అతిథులు మస్జిద్ ప్రాంగణంలో సమావేశమైయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంగ్లాండ్‌లో నివాసం ఉంటున్న అహ్మదియ్య జమాఅత్ మార్గదర్శకులైన హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు విచ్చేశారు. వారు తమ రాకతో మేన్ తౌనస్ జిల్లాలోని ప్రథమ మస్జిద్‌కు శుభములను కల్పించారు. ఖలీఫాతో పాటు రాష్ట్ర మంత్రులు డాక్టర్ క్రిజ్లేట్ మరియు మైకెల్ సైరిక్స్ జిల్లా ప్రధాన కౌన్సిల్, నగర మేయర్, మైకల్ ఆంటేన్ బ్రింక్ మరియు ఇరుగు పొరుగువారు అనేక మంది అతిథులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. మంగళవారం, బుదవారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం వరకు ఆసక్తి ఉన్నవారందరి కోసం తెరువబడి ఉంచారు. సందర్శకులను చాలా సాదరంగా ఆహ్వానించారు.

మేన్ స్పిట్జ్ వార్త పత్రిక ఈ విధముగా కథనాన్ని ప్రచురించింది. ఖలీఫతుల్‌మసీహ్ తమ ప్రసంగంలో ఇలా తెలిపారు. ఈ ప్రాంతం గతంలో ఒక మార్కేట్ ప్రాంతం. అనేక వస్తువులను డబ్బుకు బదులుగా క్రయ విక్రయాలు జరిగేవి. అవన్నియు ఈ ప్రాపంచిక జీవనానికి చాలా అవసరమైనవి. కాని మస్జిద్‌లో కూడ కొన్ని వస్తువులుంటాయి కాని అవి అమ్మబడవు. ఉచితంగా లభిస్తుంటాయి. అవి ఆధ్యాత్మికపరమైనవై ఉంటాయి. ఖలీఫా మరల ఇలా తెలిపారు. మస్జిద్ కేవలం ప్రోత్సాహక చందాల ద్వారనే నిర్మించబడింది. దేవుని ప్రీతిని పొందడానికి ఇవ్వబడిన ఈ చందాలు, చందాలు ఇచ్చువారికి భారంగా అనిపించవు. జమాఅత్ సభ్యులు స్వయముగా ఆర్థిక పరమైన త్యాగాలు చేస్తుంటారు. మాకు ప్రభుత్వం నుండి ఏమియు అవసరం లేదు. మాకంటూ ఒక సాటిలైట్ చానల్‌ఉన్నది. 24 గంటలు నిర్విరామంగా నడుస్తుంది. ఎలాంటి ప్రకటనలు లేకుండానే కొనసాగుతుంది. అన్ని ధర్మాలను గౌరవించాలని మా జమాఅత్ స్థాపకులు మాకు బోధించారు.

ఈకో అన్‌లైన్ లో ఈ విధముగా ప్రచురించారు: ఖలీఫతుల్ మసీహ్ తమ ప్రసంగంలో ఇలా తెలిపారు. గతంలో ఇక్కడ మార్కేట్ ఉండడం వలన జనజీవనానికి కావలసిన లాభాలు ఇక్కడి నుండి పొందినట్లుగానే నేడు ఇక్కడ నిర్మించిన మస్జిద్ వలన ప్రజలు ఆధ్యాత్మిక ప్రయోజనాలను పొందవచ్చును. ఖలీఫతుల్‌మసీహ్ ఇలా తెలిపారు: జమాఅత్ పన్నులు వసూలు చేయదు. కాని జమాఅత్ యొక్క కార్యకలాపాల నిర్వాహాన ప్రోత్సాహక చందాల వలన కొనసాగుతుంది. సభ్యులు ఆర్థికపరమైన త్యాగాలు చేస్తుంటారు.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అనేక వార్త పత్రికలలో ఈ మస్జిద్‌ను యొక్క ప్రారంభోత్సవ వార్తలు ప్రచురితమైయ్యాయి.

హొహెన్లోహెర్ క్రిస్‌బ్లేట్ పత్రిక మస్జిద్ బైతుల్ అతా ప్రారంభోత్సవంను గూర్చి ఈ క్రింది శీర్షికతో వార్తలను ప్రచురించింది.

" నిర్మాణం చేపట్టువారు, నిరంతరం ఉండాలనుకుంటారు. నగర మధ్యలో నిర్మించబడే మస్జిద్ అతా ప్రారంభోత్సవం సందర్భములో రాజకీయ నాయకుల నుండి మంచి అభిప్రాయాల వెల్లువ"

అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ మార్గదర్శకులు హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రారంభోత్సవం కోసం విచ్చేశారు.

వార్త ఈ విధముగా ప్రచురించారు. ఒక మహిళ మరొక మహిళతో రోడ్డు అంచున నిలబడి ఇలా మాట్లాడుచున్నది. ఇవన్నియు విభిన్నమైనవి కావు. రెండవ మహిళ ఇలా సమాధానం ఇచ్చింది. క్రైస్తవం మరియు ఇస్లాం యొక్క ఉద్దేశం ప్రపంచంలో శాంతిని స్థాపింప జేయడం. ఈ ఇద్దరు మహిళలు ఫ్లోర్స్ హామ్ నగరానికి చెందిన మహిళలు. ఈ మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమము ఒక రాష్ట్రీయ కార్యక్రమముగా జరుగుతున్నది. మస్జిద్ వైపు వెళ్ళు మార్గం పూర్తిగా మూసివేయబడింది. జెండాలు నాటి ఉన్నాయి. దారి ముందు భాగం నుండి మస్జిద్ వరకు ఎర్రటి కార్పేట్ పర్చినారు.

జమాఅత్ సభ్యులు తమ ఇమాం హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి రాక కోసం ఎదురు చూడసాగారు. ఈ క్రమంలోనే ఆడి ఏ 8 కారు మరియు బృంద సభ్యుల నల్లటి కార్లు మస్జిద్ అతా వరకు చేరుకున్నాయి. ఆ ముఖ్య అతిథి గారు మస్జిద్ బయటి గోడకు నీలం రంగు శిలాఫలకాన్ని వస్త్ర వితరణ చేసి ప్రారంభించారు. ఆ తరువాత అహ్మదీయుల మార్గదర్శకులు, అహ్మదీయులు వారిని ఖలీఫాగా పిలుచుకుంటారు వారు మస్జిద్‌ను సందర్శించారు. ఆపై నమాజ్‌ను చదువించారు. మస్జిద్ యొక్క పూర్తి విస్తీర్ణం 770 చతురస్రపు మీటర్లు ఉన్నది. మస్జిద్‌కు ఎడమ వైపు ఒక పెద్ద గది ఉన్నది. దానిలో గ్రంథాలయంను ఏర్పాటు చేయడమైనది. కుడివైపు పురుషులు మరియు స్త్రీలు నమాజ్ సల్పుటకు రెండు పెద్ద పెద్ద ప్రాంగణాలను నిర్మించారు. ఆయా ప్రాంగణాలలో అందమైన మరియు ఆకుపచ్చని రంగులతో కూడిన జాయే నమాజ్‌లను పర్చడం జరిగింది. వాటిపై నమాజ్ సల్పువారు ఖిబ్లా వైపు ముఖమును త్రిప్పి నమాజ్ సల్పుచున్నారు. ఇవియే గాకుండా మస్జిద్‌కు తోడుగా ఒక వంట గది మరియు స్టోర్ గది కూడ నిర్మించడం జరిగింది.

" మస్జిద్ తలుపులు ప్రార్థించే ప్రతి ఒక్కరి కోసం తెరిచే ఉంటాయి" హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ ప్రసంగంలో ఈ భవనంను గతంలో మార్కేట్‌గా నిర్వహించేవారు. ఇక్కడ మానవ జీవితానికి కావలసిన అవసరాలన్నియు లభించేవి. కాని నేడు ఇక్కడి నుండి ఆధ్యాత్మికతను పంచుతుంటారు. ఈ మస్జిద్ తలుపులు ప్రార్థించే ప్రతి ఒక్కరి కోసం తెరిచే ఉంటాయి.

మిష్టర్ రోడ్లఫ్ క్రిసిలైట్ రాష్ట్ర సెక్రటరి గారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గారి ప్రాతినిథ్యం వహిస్తూ ఇలా ప్రసంగించారు: ముసల్మానులు మా సమాజపు ఒక భాగంగా మారిపోయారు. ప్రభుత్వం ధార్మిక వ్యవస్థలను సమాజంతో మమేకం చేయడాన్ని ప్రోత్సహిస్తుంది. వారు మరల ఇలా తెలిపారు: కొన్ని రోజుల క్రితమే అహ్మదియ్య జమాఅత్‌కు హేసెన్ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాధాన్యత లభించిందని తెలిపారు. అదే విధముగా అహ్మదియ్య జమాఅత్ ఆగష్టు నుండి పాఠశాలలో ఇస్లామీయ


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

బోధనలను పాశ్చాత్యాంశముగా బోధింపజేయుటకు కార్యాచరణను సిద్ధం చేసిందని కూడ తెలిపారు. మరల వారు ఇలా తెలిపారు: ఈ కార్యచరణ ఇరువురుకి క్రొత్త అనుభవాన్ని ఇస్తుంది. ఈ అంశంలో కొన్ని భయాందోళనలు కూడ ఉన్నాయి. అయినా కూడ మాకు ఈ ప్రయోగాన్ని పరిశీలించడంలోనే ఆనందం గలదు. ఇందుకోసం అత్యుత్సాహంగా ఎదురుచుస్తున్నాము.

జిల్లా ప్రధాన కౌన్సిలర్ మైకెల్ సైరిక్స్ గారు ఇలా తెలిపారు: ఈ రోజు నేను ఈ మస్జిద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నాను. నేటి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారిని చూసినప్పుడు నాకు దలైలామా వచ్చిన జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయి. వారు కూడ కొన్ని సంవత్సరాల క్రితమే వచ్చారు. మేన్‌తౌనుస్ జిల్లా విశాల దృక్పథం కల్గినటు వంటి జిల్లా. కావున అహ్మదియ్య జమాఅత్‌కు ఈ మేన్ తౌనుస్ జిల్లా అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు.

అదే విధముగా మైకెల్ అంటెన్ బ్రింక్ నగరం ఫ్లోర్స్ హేం కు చెందిన మేయర్ ఇలా అన్నారు. ఫ్లోర్స్ హేం మరియు అహ్మదియ్యులు ఒకటే. మస్జిద్ నిర్మాణించడం హద్దును ఏర్పాటు చేయడానికి సంకేతం కాదు. ఒక విధముగా చెప్పదలచినచో బాహ్యామైన సంకేతాలు ఆధారాలను చూసినచో ఇవన్నియు ఇంటిగ్రెషన్‌కు చెందినవని తెలుస్తున్నాయి. ఏదైన నిర్మాణం చేసినచో అది వారు ఇక్కడ ఉండాలనుకుంటున్నారని చెబుతుంది. మరల వారు ఇలా తెలిపారు: ఫ్లోరస్ హౌజ్‌కు చెందిన నగరానికి క్రైస్తవులు పునాదులు వేశారు. వీరు విశాల దృక్పథాన్ని కల్గియుండేవారు.

ఓల్ఫా గ్యాంగ్ ఆడర్‌మెంట్ నగర కౌన్సిల్ చీఫ్ గారు ఇలా ప్రసంగించారు: ఈ నూతన మస్జిద్ చాలా ప్రభావితమైన నిర్మాణం. ఈ నగరానికి చాలా అందానిస్తుంది. విక్కర్ (ఫోర్స్ హేంకు చెందిన ఒకభాగం) కంటే ఈ మస్జిద్ మినార్ 10 మీటర్ల ఎత్తులో ఉన్నది. చర్చి టవర్‌తో పాటు ఇది కూడ శాంతి చిహ్నముగా కనిపిస్తుంది.

అబ్దుల్లాహ్ వాగస్ హౌజర్ గారు అమీరే జమాఅత్ జర్మనీ ఈ మస్జిద్ నిర్మాణంను గూర్చి ఇలా తెలిపారు: జమాఅత్ 1420చదరపు మీటర్ల వైశాల్యం ఉన్నటువంటి ఈ భూమిని 2012లో 3లక్షల,80వేల యూరోలకు కొనుగోలు చేసింది. దీనిపై పూర్తి ఖర్చు 6 లక్షల 50 వేల యూరోలో ఖర్చు చేయడమైనది. ఇంత మొత్తాన్ని చందాల ద్వారానే జమా చేయడం జరిగింది. ఫ్లోర్ హాయిం జమాఅత్ సభ్యుల సంఖ్య సుమారు 170 మంది.

మస్జిద్ బైతుల్ అతా ప్రారంభోత్సవంలో 270 మంది కంటే ఎక్కువగా జర్మనీ అతిథులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరిలో జిల్లా కౌన్సిల్ అధ్యక్షులు హెర్రు సైరియాక్స్ గారు అక్కడ ప్రాంతీయ జమాఅత్ సదర్ గారి వద్దకు వచ్చి ఇలా అన్నారు. హుజూర్ అన్వర్ గారు ఈ పర్యటనలో భాగంగానే మా జిల్లా కౌన్సిల్ ఆఫీస్‌కు అతిథిగా రావాలని విన్నవించుకుంటున్నాము. హుజూర్ అన్వర్ గారి ప్రసంగంను మేము విన్నాము. చాలా మంది రాజకీయ నాయకులు ఈ ప్రసంగాన్ని చాలా ఉ జ్వలమైన ప్రసంగంగా ఏర్కొన్నారు. హుజూర్ అన్వర్ గారి ప్రసంగం మా మేధస్సును చురుకుగా చేసింది. మా మనస్సును కూడ ప్రభావితం చేసింది.

ఫ్లోర్‌షేం సదర్ జమాఅత్ గారు ఇలా తెలిపారు: 81 సంవత్సరాల ఒక జర్మనీ మహాత్ముడు హెర్రు డోర్నఫ్ గారు రెండు మూడు రోజుల క్రితం మస్జిద్‌కు వచ్చారు. ఆపై ఇలా అన్నారు. మీ ఖలీఫా గారు వస్తున్నట్లుగా విన్నాను. కావున నాకు కూడ మీ కార్యక్రమములో పాల్గొనడానికి అనుమతినివ్వండి. తద్వారా నేను మీ ఖలీఫా గారిని చూసి తరిస్తాను అని అన్నారు. ఈ క్రమంలో మేము వారి ఇంటికి వెళ్ళి వారికి ఆహ్వానంను అందించాము. అలా వారు మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. హుజూర్ అన్వర్ గారి ప్రసంగాన్ని విన్న తరువాత వారు ఇలా అన్నారు. మీ ఖలీఫా గారు తెల్పిన విషయాలను నేను నా జీవితంలో వినలేదు. బహుశా వినకపోవచ్చును కూడ. కాని నేను ఇంటర్నేట్ ద్వారా చదివి అర్థం చేసుకున్న ప్రకారం ఈ ఖలీఫా ద్వారానే జమాఅత్ స్థాపకుల సందేశాన్ని ప్రపంచం మొత్తం స్వీకరిస్తుంది. ఇస్లామీయ లీగ్ అనేది అప్రయోజంగా మిగిలిపోతుంది.

ప్రారంభోత్సవం తరువాత రోజు మస్జిద్‌ను సందర్శించాలను కునే వారి కోసం మస్జిద్‌ను తెరిచాము. మస్జిద్ ప్రారంభోత్సవం వార్తను విన్న తరువాత 300లకు పైబడిన అతిథులు మస్జిద్‌ను సందర్శించుటకు వచ్చారు. కొందరైతే మమ్ములను ఎందుకు మీ కార్యక్రమానికి ఆహ్వానించ లేదు? మేము కూడ ఈ మస్జిద్ కార్యక్రమములో పాల్గొనేవారము కదా అని కూడ అడిగారు.

మీడియాలో మస్జిద్ ప్రారంభోత్సవ చర్చ జరిగింది. అందువలన ప్రాంతీయ జర్మనీలు అధిక సంఖ్యలో మస్జిద్‌ను సందర్శించుటకు వచ్చారు. ఈ విధముగా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రచారం కార్యక్రమాలు, జమాఅత్ సందేశాన్ని అందించడానికి నూతన మార్గాలు తెరుచుకున్నాయి.

25 జూన్ 2013 మంగళవారం

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 4 గంటల 15 నిమిషాలకు "బైతు స్సుబుహూ" మస్జిద్‌కు విచ్చేసి ఫజర్ నమాజ్‌ను చదువించారు. నమాజ్ చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాస భవనానికి తిరిగి వెళ్ళారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయానికి చెందిన ఉత్తరాలు మరియు నివేధికలను అదే విధముగా వివిధ దేశాల నుండి వచ్చినటు వంటి ఫ్యాక్స్‌లను పరిశీలించి వాటి అన్నింటికి మార్గదర్శకాలు చేశారు. వివిధ శాఖలకు చెందిన కార్యాలయ అంశాల నిర్వాహణలో నిమగ్నమైపోయారు.

వ్యక్తిగత మరియు కుటుంబ సభ్యులతో హుజూర్ అన్వర్ భేటి.

కార్యక్రమము ప్రకారం 11 గంటల 30 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయానికి వచ్చారు. ఆపై భేటి కార్యక్రమము ప్రారంభమైనది.

గౌ॥ ముబష్షిర్ అహ్మద్ కాల్వాం ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ బరాయే దావతే ఇలల్లాహ్ మరియు ముఫ్తియే సిల్‌సిలా గారు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారిని కార్యలయములో కలుసుకునే భాగ్యాన్ని పొందారు. వీరు ప్రస్తుతం జల్సా సాలాన జర్మనీలో అతిథులుగా పాల్గొన్నారు.

వారి తరువాత 12 గంటల 15 నిమిషాలకు వ్యక్తిగతముగా మరియు కుటుంబసభ్యుల మర్యాద పూర్వక కార్యక్రమము ప్రారంభమైనది. ఈ రోజు ఫ్రాంక్ ఫర్ట్ జమాఅత్‌కు చెందిన వారే గాకుండా నేహూస్, కాసెల్, హేడెల్ బెర్గ్, మన్నేహేం, వావేరన్, గొడ్డేల ఉ , డుస్సేల్ డార్ఫ్, విస్ బాడెన్, ఎల్లేవన్‌గెన్, జినషేం, ఫ్రాంకేన్ తాల్, ఆఫన్ బాచ్, ఫ్లోర్‌షేయిం, బెన్‌షేయిం జమాఅత్‌లకు చెందిన సభ్యులు, కుటుంబీకులు తమ ప్రియతమ ఖలీఫాను కలుసుకునే భాగ్యాన్ని పొందారు. మొత్తానికి 36 కుటుంబానికి చెందిన 114 మంది మరియు 41 మంది వ్యక్తి గతంగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

కలుసుకునే భాగ్యాన్ని పొందారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారిని కలుసుకునే ప్రతి ఒక్కరు తమ ప్రియతమ ఖలీఫాగారితో ఫోటో తీసుకునే అదృష్టాన్ని కూడ పొందారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు విద్యార్ధుని విద్యార్ధులకు పెన్నును బహుకరించగా, చిన్న పిల్లలకు చాక్లెట్స్‌ను పంచి పెట్టారు.

ములాకత్‌కు చెందిన ఈ కార్యక్రమము మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాస భవనానికి వెళ్ళారు.

నేవెడ్ నగరంలోని టౌన్ హాల్‌లో మేయర్ నుండి ఆహ్వానం:

నేటి కార్యక్రమం ప్రకారం నేవెడ్ నగరంలోని మస్జిద్ బైతు ర్రహీం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ముందు నేవెడ్ నగర మేయర్ మిష్టర్‌రేనుర్ కిల్‌జెన్ తన టౌన్ హాల్‌లో హుజూర్ అన్వర్ గారిని మర్యాధపూర్వకముగా ఆహ్వానించు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

సాయంత్రం 5 గంటల 15 నిమిషాలకుహుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాస భవనం నుండి బయటికి వచ్చారు. సామూహిక దుఆ చేయించిన తరువాత ఈ బృందం బైతు స్సుబూహ్ (ఫ్రాంక్‌ఫోర్ట్) నుండి నేవెడ్ వైపు బయలుదేరింది. నేవెడ్ నగరం ఈ ప్రాంతం నుండి 140 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. సుమారు ఒక గంట 20 నిమిషాల ప్రయాణం తరువాత 6 గంటల 35 నిమిషాలకు నేవెడ్‌లోని టౌన్ హాల్‌కు చేరుకున్నారు. ఈ నగరపు మేయర్ గారు ముందు నుండే టౌన్ హాల్‌లో హుజూర్ అన్వర్ గారి కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. హుజూర్ అన్వర్ గారు తమ వాహనం నుండి బయటికి రాగానే మేయర్ రేనెర్ కిల్‌జోన్ గారు ముందుకు వచ్చి హుజూర్ అన్వర్ గారిని స్వాగతించారు. మరియు కరాచలనం చేయు భాగ్యాన్ని పొందారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు టౌన్ హాల్‌లోని 6వ అంతస్థుకు చేరుకున్నారు. అక్కడ కాన్ఫేరెన్స్ హాలులో రిసిప్షన్ ఏర్పాటు చేశారు.

మేయర్ తో పాటు కౌన్సిల్‌కు చెందిన కొందరు సభ్యులు మరియు ఉద్యోగులు కూడ ఆ విందులో పాల్గొన్నారు.

నేవెడ్ నగరానికి చెందిన మేయర్ గారి ఆహ్వాన ప్రసంగం:

మేయర్ గారు తమ ఆహ్వాన ప్రసంగంలో ఇలా తెలిపారు: నేడు అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారిని మనం స్వాగతిస్తున్నందుకు మనకు చాలా సంతోషంగా ఉన్నది. వారు నేడు మన మధ్యలో ఉన్నారు.

నేడు నేవెడ్ నగరంలో మస్జిద్ ప్రారంభోత్సవం జరుగడం నిజంగా మనకు ఎంతో గర్వించదగిన విషయం. ఖలీఫతుల్ మసీహ్ గారు మన కోసం సమయం కేటాయించి మన సిటిటౌన్ హాల్‌కు రావడం నిజంగా మన అదృష్టం.

మేయర్ గారు తమతో పాటు ఆసులైన వారిని పరిచయం చేశారు. వారిలో కొందరు ప్రాంతీయ మేయర్‌లు, కౌన్సిలర్‌లు, కేథలిక్ తెగకు చెందిన ఫాద్రీలు మరియు ఏవన్‌జెలికల్ చర్చి ఫాద్రీలు కూడ పాల్గొన్నారు.

పరిచయం చేసిన తరువాత మేయర్ ఇలా అన్నారు: నేను మీడియా మిత్రులందరికి మరియు టెలివిజన్ ప్రతినిధులందరికి స్వాగతం పలుకుచున్నాను. నేడు నేను అహ్మదియ్య జమాఅత్‌కు శుభాకాంక్షాలు తెల్పుచున్నాను. మీ మస్జిద్ నిర్మాణం పూర్తి అయింది. నేడు అహ్మదియ్య జమాఅత్ కొరకు చాలా సంతోషకరమైన రోజు. నేడు నిర్వహిస్తున్న మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ నగరానికి చాలా వన్నెను తెచ్చింది. మేయర్ గారు మరల ఇలా తెలిపారు: ఈ నగరానికి 17వ శతాబ్ధంలో పునాదులు వేశారు. ఆ సమయంలో నగర నిర్మాత ఫ్రెడ్ రిచ్ 3జూ వైడ్ ఈ నగరానికి చాలా హక్కులను కల్పించాడు. వాటిలో ముఖ్యమైన హక్కు ధార్మిక స్వతంత్రపు హక్కు ముఖ్యమైనది.

మా ఈ నేవెడ్ నగరం ప్రారంభం నుండే ధార్మిక పరంగా హింసించ బడిన వారికి ఒక అభయ కేంద్రంగా నిలిచింది. ఈ కారణం చేతనే ఈ నగరంలో అనేక జాతులకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారందరు కలిసి ఒక కమ్యూనిటిని ఏర్పాటు చేశారు. ఈ కమ్యూనిటిలో వివిధ మతాలకు చెందిన సభ్యులు మరియు వివిధ కులాలకు చెందిన సభ్యులు సభ్యులుగా ఉన్నారు. వారి ద్వారా మన ఈ నగరంలో ఒక ప్రత్యేకమైన మత సామరస్యత కొనసాగుతుంది. ఈ విధముగా ఈ నగరం తమలో ఒక ఇంటిగ్రెషన్ యొక్క ప్రత్యేక శక్తిని కల్గియున్నది.

మేయర్ ఇలా అన్నారు: యూదుల కమ్యూనిటి సభ్యులు కూడ జర్మనీలో చాలా పీడించబడ్డారు. కాని నేడు వారి కమ్యూనిటి సభ్యులు చాలా పటిష్టతను కల్గియున్నారు. ఇందుకు మనం చాలా సంతోషిస్తున్నాము. ఎందుకనగా ఈ విధముగా మనం మరల మన పూర్వ స్థితికి మరలు తున్నాము. ఆ రోజులే మన నగరానికి చాలా ప్రత్యేకతను సమకూర్చాయి. ఈ కారణం చేతనే నేడు అహ్మదియ్య జమాఅత్ యొక్క మస్జిద్ నిర్మాణంపై కూడ చాలా సంతోషం కల్గుచున్నది. ఎందుకనగా మా అభిప్రాయం ప్రకారం మానవ హక్కులలో మత స్వాతంత్ర్యం చాలా ప్రధానమైనది. ఆ హక్కుయే మానవున్ని ఈ దేశాన్ని తన దేశంగా భావించుకునే హక్కును కల్పిస్తుంది. కావున అందరికి మత స్వాతంత్ర్యం కల్పించాలి.

మేయర్ గారు మరల ఇలా తెలిపారు: ఈ ఆధారంగా చూసినచో మీకు మరల శుభాకాంక్షాలను తెల్పుచున్నాను. మీరు మీ మస్జిద్‌ను నిర్మించు కున్నారు. మేమందరం ఆ ప్రారంభోత్సవ కార్యక్రమం కోసం ఎదురు చూస్తున్నాము. ప్రస్తుతం ప్రజలు మస్జిద్‌లో మీ కోసం ఎదురు చూస్తున్నారు కావున నేను నా విన్నపాలను ముగించుకుంటున్నాను. నేను మరొక సారి ఖలీఫతుల్ మసీహ్ గారికి మీరు సిటి టౌన్ హాల్‌కు విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

మేయర్ గారు మరల ఇలా తెలిపారు: ఈ నగరంలో కొన్ని మహత్తర కార్యక్రమాలను చేపట్టిన ఎందరో మహాత్ములు కూడ జన్మించారు. 18వ శతాబ్ధంలో ఇద్దరు వడ్రంగీలు జన్మించారు. వారు ఫర్నీచర్ ఆర్ట్‌లో చాలా ప్రావీణ్యతను కల్గియుండేవారు. వారు రూపొందించిన ఒక ప్రముఖ కళాకండాన్ని నేటికి వారి పేరుతోనే తయారు చేయడం జరుగుతుంది. ఈ క్రమంలోనే మేయర్ గారు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారికి ఆర్ట్ చేయబడిన ఒక కర్రబాక్స్‌ను బహుకరించారు.

ఆ తరువాత మేయర్ గారు ఖలీఫతుల్ మసీహ్ గారు మమ్ములను ఉద్దేశించి ప్రసంగించినచో మాకు ఇంకా సంతోషం కల్గుతుంది అని అన్నారు.

మేయర్ గారి ఆహ్వాన ప్రసంగానికి సమాధానంగా హుజూర్ అన్వర్ గారు ప్రసంగించారు.

మేయర్ గారి ఆహ్వాన ప్రసంగానికి బదులుగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం.

మేయర్ గారు తమ మిత్రులను గూర్చి పరిచయం చేసిన విధానంను చూసినచో నేను అంత వివరముగా పరిచయం చేయవలసిన అవసరం లేదని భావిస్తున్నాను.

అమీర్ సాహెబ్ జర్మనీని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. నేష్నల్ అమీర్‌తో మీకు పరిచయం ఉండే ఉంటుంది. ఆ తరువాత దావూద్ మజూ గారిని, హైదర్ అలీ జఫర్ గారిని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. వీరు వారి ఎగ్జిక్యూటివ్ సభ్యులు మరియు మిష్నరీలు.

ధార్మిక పరంగా ఏదో ఒక విధముగా సమస్యలను, బాధలను ఎదుర్కొన్నవారే ఈ నగరాన్ని ఏర్పాటు చేశారని తెలుసుకున్నందున నాకు చాలా సంతోషం కల్గింది. పాకిస్తాన్ నుండి వచ్చినటు వంటి అహ్మదీయ జమాఅత్ సభ్యులు కూడ ఇలాంటి మతపరమైన సమస్యలను కష్టాలను ఎదుర్కొనియే ఇక్కడికి వచ్చారు. ఈ నగరపు సాంప్రదాయాలు, మత సామరస్యతను నేడు ఈ దేశ ప్రజలందరు అనుసరిస్తున్నారని తెలుసు కున్నందున నాకు ఇంకా సంతోషంగా ఉన్నది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన దేశం మొత్తం మీద మత స్వతంత్ర్యం ఉన్నది. మేము ఈ స్వాతంత్ర్యం నుండి ప్రయోజనాన్ని పొందుతున్నామని అహ్మదీయులమైన మేము సాక్ష్యాన్ని కూడ ఇస్తున్నాము.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 04 AUG 2022 Issue No. 31.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఈ మేయర్ మరియు వారి కౌన్సిల్ సభ్యులు సహకారం లేకుండా ఈ మస్జిద్ అనేది పూర్తి అయ్యేది కాదు. కావున నేను మరొకసారి వారందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మీరు చాలా గొప్పగా సహకరించారు. అందువలనే మేము ఈ నగరంలో మస్జిద్‌ను నిర్మించుకో కలిగాము. ఈ మస్జిద్ నిర్మాణంతో పాటు ఇన్షా అల్లాహ్ మన స్నేహం పరస్పర అనుబంధం కలగలిసే మార్గాలు ఇంకా ఎక్కువ తెరుచుకోగల వని ఆశిస్తున్నాను.

చివరిలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరొకసారి మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

లార్డ్ మేయర్ గారి ప్రసంగం:

ఆ తరువాత మిష్టర్ నిక్లోస్ రూత్ లార్డ్ మేయర్ గారు సంక్షిప్తముగా ప్రసంగించారు.

వారు తమ ప్రసంగంలో ఇలా అన్నారు: అందరి కంటే ముందుగా నేను ఖలీఫతుల్‌మసీహ్ గారి ప్రసంగానికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. వారు మమ్ములను ఉద్దేశించి ప్రసంగించారు. ఖలీఫతుల్ మసీహ్ గారు గోల్డెన్ బుక్‌లో సందేశాన్ని వ్రాయడానికి ముందు నేను నేవెద్ జమాఅత్ సభ్యులకు కూడ కృతజ్ఞతలు తెల్పుచున్నాను. వారు ఇంటర్ రిలిజియస్ డైలాంగ్‌లో చాలా ప్రధాన పాత్రను పోషించారు. నగర కమ్యూనిటీకి చెందిన అనేక కార్యక్రమాలలో సమాజిక పరమైన సహాయాన్ని అందించారు. అదియే గాకుండా అహ్మదియ్య జమాఅత్ యొక్క కార్పొరేషన్ స్టేటస్ విధానంనకు కూడ శుభాకాంక్షాలు తెల్పుచున్నాను. పరస్పర సోదరభావానికి ఇది కూడ చాలా ముఖ్యం.

చివరిలో లార్డ్ మేయర్ గారు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని గోల్డన్ బుక్‌లో సందేశాన్ని ఇవ్వాలని కోరారు. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు గౌల్డెన్ బుక్‌లో తమ సంతకం చేశారు.

లార్డ్ మేయర్ ప్రసంగానికి సమాధానంగా హుజూర్ అన్వర్ గారి ప్రసంగం:

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు లార్డ్ మేయర్ గారి ప్రసంగానికి సమాధానంగా ప్రసంగించారు.

లార్డ్ మేయర్ గారి ప్రసంగానికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. నేటి కాలంలో అన్ని ధర్మాల వారు కలిసి మెలసి ఉండడం అనేది చాలా అవసరం. అప్పుడే ప్రపంచ శాంతి స్థాపనకు ప్రతి ధర్మం తన వంతు బాధ్యతను నెరవేర్చగలదు. చాలా గొప్పగా నెరవేర్చగలదు.

అహ్మదియ్య జమాఅత్ ఎల్లప్పుడు ఈ అభిమతాన్నే కల్గియుంటుంది. అహ్మదియ్యజమాఅత్ స్థాపకులు ఎల్లప్పుడు ఈ అంశంను గూర్చియే బోధించేవారు. ఇందుకోసం వారు ఒకసారి ఒక బహిరంగ సభను కూడ నిర్వహించారు. ఆ సభలో ప్రతి ధర్మం వారు తమ ధర్మంలోని గొప్ప గొప్ప అంశాలను, ప్రత్యేకతలను తెలియజేయండి, ఇతరుల మతాలపై ఏ విధముగా కూడ ఆరోపణలు చేయకూడదని తద్వారా మానవత్వపు విలువలు ఎల్లప్పుడు స్థిరముగా ఉంటాయని, అంతేగాకా ప్రజలలో మతం పట్ల ఉన్న అనుమానాలు, సంకోచాలు దూరమైపోతాయని తెలియజేశారు.

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

(దుఆలు, వాటి అనువాదంలు)

**1, బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం. అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మానిర్రహీం. మాలికి యౌమిద్దీన్. ఇయ్యాక నాబుదు, వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ, సిరాతల్లజీన అన్‌అమ్‌త అలైహిం, ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాలీన్. (ఆమీన్ )**

**అనువాదము:** అపార దయామయుడు అడుగనిదే ఇచ్చువాడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర, ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి. అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత. మేము నిన్నే ఆరాధింతుము. మేము నీ సహాయమునే అర్థింతుము. మమ్ము సత్పథమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారు ప్రవర్తించు మార్గమునందును, నీనిరాకరణమునకు గురి కాని వారి మార్గమునందును, సత్పథమును వదలనివారి మార్గము నందును మమ్ము నడిపింపుము.

**2, రబ్బనా అఫ్‌రిఘ్ అలైనా సబ్‌రన్ వ సబ్బిత్ అక్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (అల్ బఖరహ్ 251)**

అనువాదము: ఓ మా ప్రభువా! మాపై సర్వక్షమాశక్తిని వర్షింపుము. (యుద్ధ రంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**3, రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

**4, అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము

**5, అస్తఘ్ ఫిరుల్లాహ రబ్బీ మిన్‌కుల్లి జన్‌బిన్ వ అతూబు ఇలైహి.**

అనువాదము: నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు! అతని వైపే నేను మొకరిల్లుతును.

**6, సుబ్‌హానల్లాహి వబిహందిహీ, సుబహానల్లాహిల్ అజీమ్. అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ ఆలె ముహమ్మద్.**

అనువాదము: అల్లాహ్ తాలా తన ప్రశంసలతో పవిత్రుడు. పవిత్రుడు మరియు చాలా గొప్పవాడు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు అతని సంతానముపై తమ అనుగ్రహమును అవతరింప జేయుము.

**7, అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

సమాప్తం

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz